Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, అక్టోబర్ 05, 2024 | సంపుటి - 20 | సంచిక 13 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు

పలు మార్గాల్లో రైళ్ళను నడపడానికి ప్రణాళిక సిద్ధం



న్యూఢిల్లీ : భారత్‌లో హైడ్రోజన్‌తో నడిచే రైళ్లు త్వరలో పట్టాలెక్కనుంది. ఈ క్రమంలో.. జర్మనీకి చెందిన రైలు భద్రతకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించనుంది. ఈ రైలు ట్రయల్ రన్ డిసెంబర్ 2024లో ప్రారంభమవుతుందని సమాచారం. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది. 2లో

## నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా

హైదరాబాద్ : తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు గురువారం నాంపల్లి మనోరంజన్ కోర్టులో పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగార్జున పిటిషన్ పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడింది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమవారానికి వాయిదా వేశారు.

మిగతా 2లో

# సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం

### 9,090 మంది సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

తెలంగాణ డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్) సెప్టెంబర్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాలు విడుదలైన మరుసటి రోజు నుంచే అంటే అక్టోబర్ 1వ తేదీ నుంచే సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. 1:3 నిష్పత్తిలో ఎంపిక చేసిన అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు హాజరవ్వాలంటూ అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు, ఈమెయిల్ లకు విద్యాశాఖ అధికారులు ఇప్పటికే సమాచారాలు పంపించారు.



### నేటితో డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేయండి

హైదరాబాద్ :

డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన ఈ ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్టోబరు 5వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో ఆయన ఈ మేరకు కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మొత్తం 11,062 మంది ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9న ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. అందుకు తగిన విధంగా సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే 9,090 మందికి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

మిగతా 2లో

## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

- రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
- సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
- 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



2లో

## లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

- స్వతంత్ర దర్యాప్తు టీంను ఏర్పాటు చేయండి
- ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం
- తిరుమల లడ్డూపై సుప్రీం కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు



అమరావతి :

తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో సుప్రీంకోర్టు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేయడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు లడ్డు విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంలో నిజానిజాలు తేల్చేందుకుగాను... స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయాలని.. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటుచేసి... తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను.. వెలికి తీయాలని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులలో... ఇద్దరు సిబిఐ ఆఫీసర్లు ఉండాలని పేర్కొంది. అలాగే సిట్ నుంచి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2లో

# మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

- ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు
- రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం

### అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం
### రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తాం
### వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడు తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. కష్టమైనా ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం.. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం.. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతాం అన్నారు.

హైదరాబాద్ : ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు అని కోరారు. అలాగే, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. 25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి.. మరో 20 లక్షల మంది రైతులకు త్వరలో రైతు రుణ మాఫీ డబ్బులు జమ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తామని తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. అలాగే, భారతదేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నాం.. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి కష్టపడు తున్నాడు.. ఈ సీజన్లో రైతులు ఎక్కువగా సన్న ధాన్యాన్ని పండించారు..

మిగతా 2లో

## నేడు హర్యానాలో పోలింగ్..

పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు

హర్యానా : దేశంలో నేడు మరో రసవత్తర పోరుకు హర్యానా రాష్ట్రం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశ ప్రజల చూపు హర్యానాపై ఫోకస్ మళ్లింది. ఇక్కడ కాంగ్రెస్-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.


మిగతాది 2లో



## అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

### ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు

- గ్రూప్ 1పై హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు
- గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై పిటీషన్లపై విచారణ



హైదరాబాద్ :

తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని పేర్కొంటూ జి దామోదర్‌రెడ్డితో పాటు వికారాబాద్, యాదాద్రి, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మరో అయిదుగురు ఈ పిటీషన్లను దాఖలు చేశారు. అంతేకా కుండా తాజాగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీలో తప్పులున్నా యని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోక పోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ సమయం లో ప్రభుత్వం తరపు న్యాయ వాది కీలక విషయాలను ధర్మా సనానికి తెలియజేశారు. 2లో

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

### ఉద్యోగ శిక్షణతోపాటు ప్రతినెల రూ.5000 ఆర్థికసాయం

### కీలక నిర్ణయం దిశగా కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ :

కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించ నుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తీసుకువచ్చింది. 2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియా లోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు.

మిగతాది 2లో

# సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలి

ముఖ్యమంత్రితో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ధ్రువపత్రాల పరిశీలన నేటితో ముగియనుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్నీ జిల్లాల్లోని ఆయా కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియకు అభ్యర్థులు హాజరుకావల్సి ఉంటుంది. మార్కులు, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ ప్రక్రియ రేపటితో ముగుస్తుంది. ఇప్పటికే ఈ జాబితాలు అధికారిక వెబ్‌సైట్‌తోపాటు, డీఈఓ వెబ్‌సైట్లలోనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. అభ్యర్థులు డీఈఓలు గుర్తించిన కేంద్రాల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల ఫొటో కాపీలతో హాజరుకావల్సి ఉంటుంది. అంతా సక్రమంగా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు ఈ నెల 9వ తేదీన నియామక పత్రాలు అందజేసే అవకాశం ఉంది.

# త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు

హైడ్రోజన్ రైలు ఒక్క యూనిట్ ఖరీదు రూ.10 కోట్లకు పైగా ఉంటుంది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. రైల్వే మొదట 35 రైళ్లను నడపనుంది. ఒక్కో రైలుకు రూ.80 కోట్లు ఖర్చవుతుంది. దీని గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు వెచ్చించనున్నారు. సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ రైలును మొదట జింద్-సోనిపట్ సెక్షన్‌లో నడపనున్నట్లు సమాచారం. హర్యానాలోని రైళ్లకు హైడ్రోజన్ జింద్‌లో ఉన్న 1 %వీఔ% పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ నుండి అందించబడుతుంది. ఇక్కడ ప్రతిరోజూ దాదాపు 430 కిలోల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. 3000 కిలోల హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం కూడా ఉంటుంది. హైడ్రోజన్ రైలు హైడ్రోజన్ ఇంధనంతో నడుస్తుంది. ఇందులో ఇంజన్ స్థానంలో హైడ్రోజన్ ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఈ రైళ్లు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ లేదా పార్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారకాలను విడుదల చేయవు. దీని వల్ల కాలుష్యం ఉండదు. హైడ్రోజన్ ఇంధన కణాల సహాయంతో, హైడ్రోజన్ ఇంధనాన్ని ఉపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేయబడుతుంది. ఈ రైలును హైడ్రైల్ అని కూడా అంటారు. ఈ రైలులో నాలుగు కోచ్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. నీలగిరి మౌంటెన్ రైల్వే, డార్జిలింగ్ హిమాలయన్, కల్కా సిమ్లా రైల్వే, కాంగ్రా వ్యాలీ, బిల్మోరా వాఘై మరియు మార్వార్ దేవ్‌గర్ మదారియా మార్గాల్లో ఈ రైలును నడపడానికి ప్రణాళిక ఉంది. ఈ రైలు గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఈ రైలు కాలుష్యరహిత, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో సిద్ధమవుతోంది. డీజిల్ రైలుతో పోలిస్తే ఈ రైలు నడపడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే.. పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. గ్రీన్ హైడ్రోజన్ కిలోకు దాదాపు రూ.492 ఉంటుంది. ఈ రైలు నిర్వహణ డీజిల్ రైలు కంటే 27 శాతం ఖర్చుతో కూడుకున్నదని నిపుణులు చెబుతున్నారు. ఫ్రెంచ్ కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది. 2018 నుంచి అక్కడ హైడ్రోజన్ రైలు నడుస్తోంది.

# నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా

నాగార్జున పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టనున్నారు. కాగా అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. నాగచైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ ఆమె మీడియా ముందు సంచలన ఆరోపణలు చేశారు. అయితే.. నాగార్జున, నాగచైతన్య కలిసి సమంతపై ఒత్తిడి తీసుకొచ్చారని.. అది నచ్చకే ఆమె తన భర్తతో విడాకులు తీసుకుందంటూ కొండా సురేఖ ఆరోపణలు చేయటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయంపై అటు ఇండస్ట్రీ ప్రముఖులంతా విరుచుకుపడుతుండగా.. అటు బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పరిణామాలతో కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు.

# నేడు హర్యానాలో పోలింగ్..

ఒకే విడతలో సెప్టెంబర్ 5(శనివారం) పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తీసుకుని పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. హర్యానాలో కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీగా ప్రచారం చేశాయి. మరోసారి అధికారం కోసం బీజేపీ కృషి చేయగా.. అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నం చేసింది. అలాగే ఆప్ కూడా కొన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. కొన్ని స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ, అమిత్ షా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లాంటి ముఖ్యమైన నేతలంతా ప్రచారంలో దూసుకుపోయారు. రెండు పార్టీలు కూడా హామీలు గుప్పించారు. ఇక భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ ఎన్నికల బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నిలబడ్డారు. ఇక హర్యానా ఎన్నికలు ముగియగానే ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో మూడు విడతలగా పోలింగ్ జరిగింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న ప్రశాంతంగా ఓటింగ్ ముగిసింది. ఇక్కడ భారీగానే ఓటింగ్ నమోదైంది. శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. మరి ఈసారి ప్రజలు ఎవరికి అధికారం కట్టబెట్టనున్నారో చూడాలి.

# హిజ్బుల్లా నాయకుల సమావేశంపై దాడి..

### నస్రల్లా వారసుడు సఫీద్దీన్ హతం?

బీరుట్ : హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ హిజ్బుల్లా లక్ష్యాలను ఎంపిక చేసి నాశనం చేస్తోంది. హసన్ నస్రల్లాను చంపిన తర్వాత, ఇజ్రాయెల్ మీడియా ఇప్పుడు అతని వారసుడు హషీమ్ సఫీద్దీన్‌ను చంపినట్లు పేర్కొంది. అందిన సమాచారం ప్రకారం, బీరుట్‌లో హషీమ్ సఫీద్దీన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ముగ్గురు ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గురువారం అర్ధరాత్రి భీకరమైన వైమానిక దాడులను చేశాయని.. అందులో హత్యకు గురైన హిజ్బుల్లాహ్ నాయకుడు హసన్ నస్రల్లా బంధువు, సంభావ్య వారసుడు హషీమ్ సఫీద్దీన్‌పై దాడులు జరిగాయని తెలిపాయి. ఈ ఇజ్రాయెల్ దాడి నస్రల్లాను చంపిన దాడి కంటే చాలా పెద్దదని వర్ణించుకుంటున్నారు. తాజాగా జరిగిన దాడులలో బంకర్ పూర్తిగా ధ్వంసమైంది. బీరుట్‌లోని దహియా శివారులోని హషీమ్ సఫీద్దీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. సఫీద్దీన్ సీనియర్ హిజ్బుల్లా అధికారులతో అండర్‌గ్రౌండ్ బంకర్‌లో రహస్య సమావేశం నిర్వహిస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. ఇజ్రాయెల్ నస్రల్లాను చంపిన తర్వాత ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత పెద్దదైన బాంబు దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడికి సంబంధించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (%ఖఖీ%) లేదా లెబనాన్ లోని హిజ్బుల్లా నుండి ఇంకా అధికారిక ప్రకటన లేదు. హమాస్ నెట్‌వర్క్ అధిపతి జాహి యాసర్ అబ్ద్ అల్-రజెక్ ఔఫీని వెస్ట్ బ్యాంక్ లోని తుల్కర్మ్‌లో వైమానిక దాడిలో చంపినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) గురువారం రాత్రి ప్రకటించింది.

# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులెందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

నుంచి ఇద్దరు అధికారులు ఉండాలని తెలిపింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నుంచి కూడా ఒక నిపుణులు కచ్చితంగా ఉండాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటు కావాలని.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇక ఈ విచారణ సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో.. మాత్రమే జరగాలని తెలిపింది. ఈ సిట్ విషయంలో ఎవరు జోక్యం చేసుకోకూడదు అని.. స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ఈ తిరుమల శ్రీవారి వ్యవహారం పొలిటికల్ డ్రామాగా మారాలని... తమ కోరుకోవడం లేదని సుప్రీంకోర్టు వెల్లడించడం గమనార్హం. రాజకీయంగా తిరుమలతిరుపతి లడ్డు విషయంలో వ్యాఖ్యలు చేయొద్దు కూడా వెల్లడించింది సుప్రీం కోర్టు. ఇకతిరుమల శ్రీవారి లడ్డూ వివాద పిటీషన్ పై సుప్రీం కోర్టులో... టీటీడీ తరఫున సిద్ధార్థ లూథ్రా, ఏపీ ప్రభుత్వం తరఫున ముకుల్ రోత్గి వాదనలు వినిపించారు. టీటీడీ మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి తరఫున కపిల్ సిబల్ వాదనలు వినిపించడం జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి స్వయంగా తానే వాదనలు వినిపించారు. అయితే.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీ సంబరపడిపోతుంది. కాగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఈ మేరకు, చంద్రబాబు "ఎక్స్" (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని ట్వీట్ చేశారు. ఈ తీర్పు సత్యం , న్యాయాన్ని సమర్థించడంలో కీలకమైన అడుగు అని, అన్ని సంబంధిత పక్షాల సమర్థనంతో దర్యాప్తు జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది. మొదటి దశ రెండు సంవత్సరాలు, రెండో దశ మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రక్రియ, అర్హత పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రకారం.. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు యువతకు ఇంటర్న్‌షిప్ లోని 10 శాతాన్ని చెల్లిస్తాయి. కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్)లో భాగంగా కంపెనీలో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ పొందాలనుకునే నిరుద్యోగులు ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లై చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఉద్యోగం పొందాలనుకునే వారి వయసు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. చదువు పూర్తి చేసినవారికి మాత్రమే ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలి. అయితే ఐఐఎం, ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారికి ఈ పథకం వర్తించదు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసినవారు, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసినవారు ఈ పథకానికి అర్హులు. విద్యార్థులకు క్లాస్ రూమ్ చదువులతో పాటు కంపెనీలలో ప్రాక్టికల్ ఉద్యోగ అనుభవం ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా లభిస్తుంది. ఈ పథకం కోసం అక్టోబర్ రెండో వారంలో ప్రభుత్వం ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించబోతోంది. ఈ పథకంల ప్రభుత్వంతో ఒప్పందం ఉన్న కంపెనీలు ఈ ఆన్‌లైన్ పోర్టల్ లో ప్రత్యేకంగా డాష్ బోర్డ్ కేటాయిస్తాయి. అందులో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కంపెనీ లొకేషన్, ఉద్యోగం కావాల్సిన విద్యార్హత, ఇంటర్న్‌షిప్ కు లభించే సదుపాయాలు.. ఇలా అన్ని వివరాలుంటాయి. పోర్టల్ అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేస్తే.. అదే రెజ్యూమ్ కూడా తయారు చేస్తుంది. ఇంటర్న్‌షిప్ కు అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు తమకు సూట్ అయ్యే ఏదైనా ఐదుగురు కంపెనీలలో అప్లై చేసుకోవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు ప్రభుత్వం అన్ని అప్లికేషన్లు పరిశీలించి తరువాత నవంబర్ 15 లోగా అభ్యర్థులకు వారి సెలెక్షన్ గురించి తెలియజేయబడుతోంది. డిసెంబర్ 2, 2024 నుంచి ఇంటర్న్‌షిప్ మొదలవుతుంది. మార్చి 2025 లోగా మొత్తం 1.25 లక్షల అభ్యర్థులకు ఇంటర్న్‌షిప్ అందుతుంది.

# అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల కీపై అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్ట్‌ల వారీగా నిపుణుల కమిటీకి పంపి, వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ హైకోర్టుకు నివేదించింది. మెయిన్స్ క్వాలిఫై అయిన వారికి త్వరలో మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోకూడదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపించారు. గ్రూప్ 1 పరీక్షల రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలు వచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించి, కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకుని రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేసినట్లు తెలిపారు. మిగిలినవారు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా కోర్టును ఆశ్రయించారన్నారు. రెండోసారి నోటిఫికేషన్ జారీని సవాల్ చేసిన అభ్యర్థిపై పాటు కీని సవాల్ చేసిన పిటిషనర్లలో ముగ్గురు మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా ఆలోచించి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులైనట్లు కాదన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని, ఈ పిటిషన్‌లను కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు. అయితే గురువారం కోర్టులో వాదనలు పూర్తికాకపోవడంతో తదుపరి విచారణను అక్టోబరు 4కి వాయిదా వేశారు. శుక్రవారం ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత కోర్టు అంతిమ నిర్ణయం ఏం చెబుతుందనేది వేచి చూడాలి.

# రెండో అత్యంత సంపన్నుడిగా జుకర్‌బర్గ్

న్యూఢిల్లీ : ప్రస్తుతం ప్రపంచంలో రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే తాజాగా మార్క్ జుకర్‌బర్గ్ తొలిసారిగా ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడిగా అవతరించారు. ఈ క్రమంలో సంపద పరంగా జుకర్ బర్గ్.. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌ను వెనక్కినెట్టడం విశేషం. మెటా ప్లాట్‌ఫాం షేర్లలో నిరంతర పెరుగుదల కారణంగా ఈ ఘనతను సాధించారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం జుకర్‌బర్గ్ నికర విలువ గురువారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయి %వి%206.2 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల సంపద పరంగా అమెజాన్ బెజోస్ కంటే %వి%1.1 బిలియన్లు ఎక్కువ పెరిగింది. ఇప్పుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మాత్రమే అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన సంపద జుకర్‌బర్గ్ కంటే దాదాపు 50 బిలియన్ డాలర్లు ఎక్కువ. మెటా తన ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడటానికి దాని కృత్రిమ మేధస్సు (%ూూ%) పెట్టుబడులను దాని విక్రయాల వృద్ధికి ఒక కారణంగా పేర్కొంది. ఫిబ్రవరి 2022లో గోప్యతా మార్పుల కారణంగా %వి%10 బిలియన్ల ఆదాయ నష్టాన్ని చవిచూసినట్లు %వీమ్% తెలిపింది. రెండో త్రైమాసిక అమ్మకాల గురించి కంపెనీ అంచనాల కంటే మెరుగ్గా నివేదికలు వచ్చిన నేపథ్యంలో మెటా షేర్లు 23% పెరిగాయి. దీంతో గురువారం కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 582.77 డాలర్ల వద్ద ముగిశాయి. డేటా సెంటర్లు, కంప్యూటింగ్ పవర్‌పై మెటా భారీగా ఖర్చు చేసింది. ఈ విషయంలో జుకర్‌బర్గ్ %ూూ% రేసులో ముందంజ వేయడానికి కృషి చేస్తున్నారని చెప్పవచ్చు. ఈ క్రమంలో కంపెనీ దీర్ఘకాలిక ప్రాజెక్టులపై కూడా పని చేస్తుంది. వీటిలో ఓరియన్ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్ కూడా ఉన్నాయి. వీటిని కంపెనీ గత నెలలో ప్రకటించింది. వాల్ స్ట్రీట్ ఏడాది పొడవునా మెటాపై స్థిరంగా బుల్లిష్ ట్రెండ్ కొనసాగింది. విశ్లేషకుల అంచనాలను మించిన త్రైమాసిక ఆదాయాలను కంపెనీ నిలకడగా నివేదించింది. జూలైలో మెటా తన రెండవ త్రైమాసిక అమ్మకాలు 22% పెరిగి %వి%39.07 బిలియన్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా నాలుగో త్రైమాసికంలో 20% కంటే ఎక్కువ ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. కాలిఫోర్నియాకు చెందిన మెన్లో పార్క్ కంపెనీలో 13% వాటాను కలిగి ఉన్న జుకర్‌బర్గ్, ఈ ఏడాది ఇప్పటివరకు తన సంపదను %వి%78 బిలియన్లను పెంచుకున్నారు. బ్లూమ్‌బర్గ్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 500 మంది ధనవంతులలో ఈ పెరుగుదలే అత్యధికం కావడం విశేషం. దీంతో 40 ఏళ్ల జుకర్‌బర్గ్ ఈ ఏడాది సంపద సూచిలో నాలుగు స్థానాలు ఎగబాకారు. మెటాలో మార్క్ జుకర్‌బర్గ్‌కు 13% వాటా ఉంది.

## కొనసాగుతున్న హైడ్రా తరహా కూల్చివేతలు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోనే కాదు నాగార్జున సాగర్‌లోనూ హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పేదోళ్ల ఇండ్లను మున్సిపల్ అధికారులు దౌర్జన్యంతో కూల్చివేస్తున్నారు. సాగర్ పైలాన్‌కు చెందిన ముదావత్ లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిపైకి 20 మంది సిబ్బందిని తీసుకొచ్చి మున్సిపల్ అధికారులు భయభ్రాంతులకు గురి చేశారు. వాళ్ల ఇంటిని కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై బాధితులు మండిపడుతున్నారు. పేదల ఇంటిని మున్సిపల్ కమిషనర్ శ్రీను ఉద్దేశపూర్వకంగానే కూల్చివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యుత్సాహం చూపిస్తూ ఎలాంటి సమాచారం లేకుండా తమ సిబ్బందితో వచ్చి ఇంటిని కూల్చివేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన పాత్ర పోషించారు అని తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. భవిష్యత్ లో కాంగ్రెస్ కు మంచి భవిష్యత్ ఉండాలనే మహేష్ కు పీసీసీ పదవి ఇచ్చింది.. రాష్ట్రంలో ఈ సీజన్ లో కోటి 43 లక్షల టన్నుల ధాన్యం పండుతుంది.. దేశంలోనే ఇది అత్యధిక దిగుబడి.. రైతులు ఎన్ని సన్నాలు పండించిన 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తాం.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పుకొచ్చారు.

# ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది.. పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 7వ తేదీన ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కాని రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరు బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### ఏడుగురు మావోయిస్టుల హతం

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి తుపాకీ శబ్దాలతో దద్దరిల్లాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ సందర్భంగా శుక్రవారం మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దు ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ఇరు వర్గాల మధ్య భీకరంగా కాల్పులు జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు హతమైనట్లు దంతెవాడ ఎస్పీ తెలిపారు. నక్సలైట్లు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో భద్రతా బలగాలు సురక్షితంగా ఉన్నాయి. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. నారాయణపూర్, దంతెవాడ జిల్లాల పోలీస్ బృందాలు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. బస్తర్ వ్యాప్తంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!

హైదరాబాద్ : రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో రెండ్రోజుల పాటు మబ్బు పట్టి ఉంటుందని, మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పొద్దున ఎండ.. సాయంత్రం వానరాష్ట్రంలో పొద్దంతా ఎండ కొట్టగా.. సాయం త్రం కాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ సిటీ సహా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, మెదక్, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో 7 సెంటీ మీటర్లు, ఎర్రారంలో 6.7, కోదండాపూర్‌లో 6.3, నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్‌లో 6.1, నల్గొండ జిల్లా చలకుర్తిలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ సిటీలో పలు చోట్ల మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. అంబర్‌పేటలో 2.3 సెంటీమీటర్లు, కంచన్బాగ్‌లో 2.1, ఆస్మాన్‌గఢ్‌లో 1.9, చంపాపేట్‌లో 1.9, హిమాయత్‌నగర్‌లో 1.7, ఎల్బీనగర్‌లో 1.4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయ్యింది.

# ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్‌కు ఆడిట్ ఫాం నమోదు చేయాలి

- సి సెక్షన్ ప్రసవాలను 60 శాతానికి తగ్గించాలి
- సి సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో జరిగే ప్రతి సి- సెక్షన్ ప్రసవానికి సంబంధించి ఆడిట్ ఫాం నమోదు చేయాలని, సి- సెక్షన్ ఆపరేషన్ నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సి- సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో 90 శాతం సి- సెక్షన్ ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిని 60 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో 70 శాతం కంటే తక్కువ సి-సెక్షన్ ప్రసవాలు జరుగుతుండగా, మరికొన్ని ఆస్పత్రులలో 100 శాతం అవుతున్నాయని, సి- సెక్షన్ ఆపరేషన్ రేట్లు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ సంబంధించి కేసు వివరాలను ఆడిట్ ఫామ్ నింపాలని అన్నారు. అధికంగా సి- సెక్షన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేసి సి- సెక్షన్ ఆపరేషన్ ఆడిట్ చేస్తాయని అన్నారు. సి- సెక్షన్ ద్వారా ప్రసవాలు చేసే సమయంలో తగిన ప్రోటోకాల్ పాటించాలని, ప్రోటోకాల్ ప్రకారం ఫోటోగ్రఫీ ఇతర స్టెప్స్ ను రికార్డ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అనవసరపు సి- సెక్షన్ ఆపరేషన్ జరగడానికి ఎట్టి



పరిస్థితుల్లో వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవం జరిగేందుకు పాటించాల్సిన పద్ధతుల పై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అంతకుముందు అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేమియా నివారణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా అసాధ్యమైన పనులను సుసాధ్యం చేశా

- ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి
- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఎవరూ చేయలేని అభివృద్ధి పనులను చేసి పెద్దపల్లి నియోజకవర్గానికి రాష్ట్రంలో పేరును తీసుకురావడం జరిగిందని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ప్రజలకు అండగా మరిన్ని పనులు చేస్తానని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, 20యేళ్ళ క్రితం మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న రోజుల్లో, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పెద్దపల్లి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. నా హయాములో మంథని బ్రిడ్జీ :ఎమ్మెల్యేగా పనిచేస్తున్న కాలంలోనే పెద్దపల్లి-మంథని ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పనులను అప్పటి కేంద్రమంత్రి దత్తాత్రేయతో ప్రారంభించి పూర్తి చేసినట్లు గుజ్జుల గుర్తు చేశారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్, బస్సుల సౌకర్యం కల్పించామన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు ఆపద సమయాల్లో అండగా ఉండి కాపాడుకున్నట్లు గుజ్జుల పేర్కొన్నారు. స్థానికంగానే న్యాయస్థానం :ఎమ్మెల్సీగా గెలిస్తే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అందరికి అందుబాటులో న్యాయస్థానం నిర్మాణం కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, 2026లో జరిగే ఎమ్మెల్సీ స్థానాల పునర్విభజనలో భాగంగా న్యాయవాదులకు ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని గుజ్జుల హామీ ఇచ్చారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, స్థానికంగా అందరికి అందుబాటులో ఉండే నాయకుడిగా గుజ్జులకు పేరుందని, ఆయన గెలిస్తే పనులు అవుతాయని తెలియజేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, న్యాయవాదులు సత్యానారాయణరెడ్డి, గాగిరెడ్డి మల్లారెడ్డి, గౌరిశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి, హనుమాన్ సింగ్, తగరపు రమేష్, బొండ్ల గణేష్, సొన్నాయిటంకం అశోక్, బిజెపి నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాస్, పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, పెండ్యాల కుమార్, మొలుగూరి రాజవీరు, ఎండి ఫహీం, ఆనంద్, బండ కరుణాకర్, కాసనగొట్టు విజయ్, బాలాజిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ.1లో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజక్ట్‌లో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఉదయం ప్రాజక్ట్ ఆవరణలోని మైసమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఆలయ అర్చకులు జగన్నాథ చార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హెూమం నిర్వహించి, పంచ లోహంతో తయారు చేయించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ప్రాజక్ట్ మేనేజర్ ఉదయ్ అర్జున్, ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, ఏఐటీయూసీ పిట్ కమిటీ కార్యదర్శి డి.టీ.రావు, రక్షణ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ పీఓ సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులుగిటుకుశ్రీనివాస్,పి.సంజీవ్‌కుమార్,అజ్మీరకృష్ణ,ప్రభాకర్‌రెడ్డితదితరులుపాల్గొన్నారు.

# ఓబిసి ప్రజల అభివృద్ధి బిజెపితో సాధ్యం

- ఓబిసి మోర్చ జోనల్ కన్వీనర్ రవికుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సబ్ కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు వెనుకబడిన కులాల ప్రజలకు అందడం గొప్ప విషయమని బిజెపి ఓబిసి మోర్చా జోనల్ కన్వీనర్ శంకరోళ్ళ రవికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఓబిసి మోర్చ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, బిజెపి సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతీమండలానికి వెయ్యికి తగ్గకుండా నూతన సభ్యత్వాలను చేయాలని దిశా నిర్దేశనం చేశారు. ఓబిసి కులసంఘాల నేతలు, కులపెద్దలను నిత్యం కలుస్తూ సభ్యత్వ నమోదులో దూసుకుపోవాలని సూచించారు. జిల్లా నుండి అత్యధిక సభ్యత్వ నమోదు చేసి ప్రధాని నరేంద్రమోదీకి బాసటగా నిలవాలని రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జీ రంగుల శంకర్, సహ ఇంచార్జీ విరోభా, మండల అధ్యక్షుడు పడాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ వేళ తెలంగాణ ఆర్.టీ.సి ప్రత్యేక సర్వీసులు

- ఆర్.టి.సి ప్రయాణం సురక్షితం, సుఖవంతం: డిప్యూటీ ఆర్.ఎం (ఓ)కే.పి కవిత రుపులా



**కూకట్ పల్లి అక్టోబర్ 04 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే దసరా పండుగకు ప్రజలు తమ స్వంత గ్రామాలకు తరలి వెళ్లే ప్రయాణీకుల కోసం వారి గమ్యస్థానాలకు సురక్షతంగా, సుఖవంతంగా చేర్చేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలంగాణ ఆర్.టి.సి ప్రకటించింది. అందులో భాగంగా ఈ దసరా పండుగ కోసం ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 6000 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించింది. కూకట్‌పల్లి డివిజన్ కు సంబంధించిన ప్రాంతాలైన లింగంపల్లి, కే.పి.హెచ్.బి హౌసింగ్ బోర్డ్, కూకట్‌పల్లి, ఎస్సార్ నగర్, బాలానగర్, బోయినపల్లి, సుచిత్ర, మేడ్చల్ నుంచి ప్రత్యేక బస్సులు వివిధ ప్రాంతాలకు పండగ స్పెషల్ గా ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ఆర్.ఎం (ఓ) కే.పి.కవిత రుపులా తెలిపారు. ప్రజలు తమ ప్రయాణాన్ని టీ.జీ.ఎస్ ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకుని సురక్షితంగా, సుఖంగా, తమ గమ్యస్థానాలకు చేరుకుని, సంతోషంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల ఉధృతి అధికంగా ఉంటుంది కాబట్టి భద్రతాపరమైన జాగ్రత్తలు పాటిస్తూ, ఓపిక, సహనంతో ఆర్టీసీ సిబ్బందితో సహకరించి తమ ప్రయాణాన్ని సఫలీకృతం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ప్రజలందరూ తమ సూచనలను, సలహాలను పాటిస్తూ, తెలంగాణ ఆర్.టీ.సి ని ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని గౌరీ దేవికి బతుకమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పువ్వులను దైవంగా భావించి గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని ఈ పండగ ద్వారా ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండగ అని, విద్యార్థినిలు పాటలు నేర్చుకుని భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. ఆనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాల్లు విద్యార్థుల నృత్యాలు ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# రెండో రోజు గాయత్రీదేవిగా దుర్గమ్మ దర్శనం



**సుల్తానాబాద్, అక్టోబర్ 04( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని జవహర్ నగర్ లో శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేకంగా రెండో రోజు గాయత్రీదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల కరుణాకర్ మాట్లాడుతూ...గత 14 సంవత్సరాల నుండి జవహర్ నగర్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. దుర్గామాత నవరాత్రుల్లో రెండవ రోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనామిచ్చారు. “ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః” అని ఆ తల్లిని ప్రార్థిస్తే సమస్త కోరికలు నెరవేరుతాయని సకల మంత్రాలకు మూలమైన శక్తిగా, వేదమాతగా అలరారుతున్న శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహిస్తుందని తెలిపారు. శ్రీ మాత్రే నమః! ఈ కార్యక్రమంలో జవహర్ యూత్ క్లబ్ సభ్యులు ఆకుల విష్ణువర్ధన్. కోదాడ అనిల్ కుమార్. యెల్లె రాజు డి మధుకర్ ఆకుల జయవర్ధన్. కొయ్యడ సాయికుమార్. ఆకులవరుణ్ కుమార్ జవహర్ యూత్ క్లబ్ సభ్యులు. మాలలు వేసిన భక్తులు మహిళలు. తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా సజావుగా కుటుంబ వివరాలు సేకరించాలి

- ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి పొరపాట్లు లేకుండా కుటుంబ వివరాలను సజావుగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణం 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పట్టణంలోని గుప్తా హాస్పిటల్ రోడ్, సంతోషిమాత దేవాలయం ఎదురుగా 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని, 24వ వార్డులో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పనులు అక్టోబర్ 8 లోపు పూర్తి చేయాలని, వార్డులో ఉన్న కుటుంబాల సంఖ్య ఆధారంగా ప్రతిరోజు ఎన్ని కుటుంబాలను కవర్ చేయాలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని బృందాలు పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆదేశాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆన్లైన్ మీ సేవలో ఎల్ఆర్ఎస్ కోసం ప్లాట్ల లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోగా, వాటికి సంబంధించి అధికారులు పెద్దపల్లి మండలం అందుగుపల్లి, నిమ్మనపల్లి గ్రామాల్లో కార్యదర్శులు ప్లాట్లను పరిశీలించారు. ప్లాట్ల కొలతలు, పరిధిని పరిశీలించినట్లు కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాట్లు, తదితర ఆస్తులకు సంబంధించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాల ఆధారాలను పరిశీలించి భూమి హద్దుల సమీపంలో చెరువు,శిఖం, వాగులు ప్రభుత్వ భూములు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ప్లాట్ల రికార్డులను కోర్టు కేసులు ఉన్న ప్లాట్ ల వివరాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్న గోదావరి అర్బన్ బ్యాంక్

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన బ్యాంకు సిబ్బంది



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంక్ పెద్దపల్లి బ్రాంచి కి తొలిసారిగా విచ్చేసిన పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయ రమణారావును బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్ ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి బ్రాంచి ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎంఎల్ఏ కు బ్యాంక్ సిబ్బంది పులబొకె అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గత కొన్ని సంవ్సరాలుగా సేవాలు అందిస్తూ కస్టమర్ విశ్వాసాన్ని చూరగొంటూ మెరుగైన సేవలు అందిస్తునందుకు బ్యాంక్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ డాక్టర్ వేంకటేశ్వర రావు, కొమ్ము కరుణాకర్, బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్,నాగుల రమేష్,తిరుమల, సరిత,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సురేఖ వ్యాఖ్యలు కాంగ్రెస్‌ని ఇరకాటంలో పడేశాయా?

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నాగార్జున కుటుంబం, సమంతలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నెటిజన్ల నుంచి ప్రముఖ నటీనటులంతా కొండా సురేఖ పై ఫైర్ అవుతున్నారు. ఇక ఇండస్ట్రీ వర్గాలు అయితే అనవసరంగా రాజకీయాల్లోకి ఎందుకు సినీ నటులను లాగుతున్నారు అంటూ భగ్గుమంటున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ఎలాంటి సంబంధం లేని సినిమా వాళ్ల గురించి ప్రస్తావించి, వాళ్ళ పరువు ప్రతిష్టలను దిగజార్చడం కరెక్ట్ కాదనీ, తమ జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ పై ఆమె చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సినీ సెలబ్రిటీలందరూ ట్వీట్స్ చేస్తుండగా, నాగార్జున మంత్రి సురేఖపై పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో నాగార్జునకు చుక్కెదురయింది. నాగార్జున వేసిన పిటిషన్ వాయిదా పడినట్టుగా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి రాజకీయాలు చర్చకు దారితీశాయి. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీనంతటికి నిన్న మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలే. ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలతో ఇప్పుడు సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేక వినిపిస్తోంది. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. దాంతో ముందుగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీనటుడు నాగార్జున స్పందించారు. మీ పార్టీల వ్యక్తిగత అంశాల్లోకి, రాజకీయాల్లోకి తమను లాగొద్దని కోరారు. అలాగే.. తనపై చేసిన విమర్శలకు సమంత కూడా రియాక్ట్ అయ్యారు. తన విడాకుల అంశంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్లనే తాను విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, ఇద్దరం ఒప్పుకునే తాము విడాకులు పొందామని అన్నారు. అనంతరం నాగ చైతన్య కూడా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు. అయితే.. ఆయన సొంతంగా మెస్సేజ్ ఏం చేయనప్పటికీ.. నాగార్జున చేసిన మెస్సేజ్‌నే రీ ట్వీట్ చేశారు. ఇక.. నాగార్జున అమల కూడా చాలా సీరియస్ అయ్యారు. మంత్రిని మనిషివా.. పశువువా అనే కోణంలో సంభోదించారు. ఇలా.. ఒక్కొక్కరిగా నిన్నటి నుంచి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ నుంచి హీరోలు, నిర్మాతలు, ఇతర పెద్దలు స్పందిస్తూనే ఉన్నారు. చిరంజీవి, నాని కూడా సురేఖ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన తీరును విమర్శిస్తూ సినీ ఇండస్ట్రీ మొత్తం ఏకమైంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు సైతం తనదైన స్టైల్‌లో స్పందించి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు వినోదాన్ని పంచేందుకు కష్టపడుతున్న తమను రాజకీయాల్లోకి లాగి ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు. ఇక.. ఇప్పటికే హైడ్రా రగడతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇమేజీ కాస్త డ్యామేజీ అయింది. హైడ్రా వల్ల పేదలకు ఎవరికీ నష్టం లేదని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలా వరకు విమర్శలు ఆగలేదు. ముఖ్యంగా మూసీ నిర్వాసితుల నుంచి ఆ నిరసన మరింత ఎక్కువగా కనిపించింది. చివరకు పార్టీలను ఆశ్రయించి.. వారి మద్దతు కోరాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో గత మూడు రోజులుగా రాష్ట్రంలో హైడ్రా చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా మూసీ నిర్వాసితులను కలుస్తూ ప్రభుత్వం దుమ్మెత్తిపోస్తున్నారు. నిన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం బస్తీల్లో పర్యటించి వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. హైడ్రా వివాదం ఇలా కొనసాగుతుండగానే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని మరింత ఇరకాటంలో పడేశాయి. ఆమె చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ పెద్దలు ఖండించగా.. తాజాగా ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. మరి ఈ క్రమంలో ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. అయితే సమంతా-చై ఎందుకు విడాకులు తీసుకున్నారో నీకు చెప్పాలా ? అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. మరి ఈ వివాదం ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి.

# ఏపీ మహిళలకు దసరా కానుక



**ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాని ప్రభుత్వం అడుగులు**

**మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం**

**ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం!**

అమరావతి : టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇస్తుందా అంటే భారీగానే అని ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అందులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కొన్నింటిని అయినా దసరా నుంచి అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు అని అంటున్నారు. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం విషయం మీద మంత్రి వర్గం సీరియస్ గనే చర్చిస్తుంది అని అంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారుల బృందం కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి వచ్చి మరీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందించారు అని అంటున్నారు. ఆ నివేదిక మీద మంత్రి వర్గం కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. అంటే సొంత జిల్లాలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. మరి దీనికి సంబంధించి విధి విధానాలను కూడా ఖరారు చేశారు అని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ చాన్స్ అని అంటున్నారు. పేదరికమే కొలమానంగా ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలా లేక అందరికీ అవకాశం ఇవ్వాలా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో కొన్ని బస్సులను మాత్రమే ఫ్రీ సర్వీస్ కోసం రిజర్వ్ చేసి పెడితే మిగిలిన బస్సులలో ఆదాయం వస్తుంది అలాగే ప్రయాణీకులు అందరూ వాటిలో ప్రయాణించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారుట. అదే విధంగా ఈ నెలాఖరున వచ్చే దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లను కూడా ఇచ్చే పథకానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇక మహిళలు పద్దెనిమిదేళ్ళు నిండితే చాలు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న దాని మీద కూడా మంత్రి మండలి చర్చిస్తుందని అయితే అది మాత్రం ఇపుడే కాదని విధి విధానాలు పూర్తిగా రూపొందించిన మీదటనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా రైతులకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా పీఎం కిసాన్ పథకంతో జత చేయడం ద్వారా ఆరు వేల రూపాయల భారాన్ని తగ్గించుకుంటూ మిగిలిన మొత్తానికి విడతల వారీగా అందచేయడానికి చూస్తున్నారని చెబుతున్నారు. ఈ పథకాన్ని సంక్రాంతికి అమలు చేసే విషయం కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక తల్లికి వందనం పథకం అయితే వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని అనుకుంటున్నారు. ఏది ఎమైనా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యేలోపుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలని పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. వైసీపీ నుంచి ఏ ఒక్క విమర్శ రాకుండా ఈ పథకాలను అమలు చేసి తమ సత్తా నిరూపించుకోవాలని టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు. మొత్తానికి ఫ్రీ బస్సు పథకం కనుక దసరాకు అమలు అయితే మహిళలకు పెద్ద బహుమతే బాబు ఇస్తున్నట్లుగా భావించాలి అని అంటున్నారు.

## కొండా సురేఖ ఆరోపణలపై రాహుల్ స్పందించాలి

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ డిమాండ్

హైదరాబాద్ : మంత్రి కొండాసురేఖ వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీతో పాటు ప్రభుత్వాన్ని ఇరకటాంలోకి నెట్టేసినట్లున్నాయి. సినీ సెలబ్రిటీలు సమంత-నాగచైతన్య విడాకుల వ్యవహారంపై మంత్రి అనవసరంగా నోరుపారేసుకున్నారు. తనకు ఏమాత్రం సంబంధంలేని విషయాలపై కొండా సురేఖ పదేపదే ఆరోపణలు చేయటంతో ప్రతిపక్షపార్టీలకు కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వంపై దాడిచేయటానికి అస్త్రాలు ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టార్గెట్ చేయాలని అనుకున్న మంత్రి చివరకు రాజకీయాలతో ఎలాంటి సంబంధంలేని అక్కినేని కుటుంబం, సమంతపై తీవ్రమైన ఆరోపణలు చేసి రోడ్డుమీదకు లాగేశారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా రాహుల్ గాంధీకి వేసిన ప్రశ్నే నిదర్శనం. వైష్ణవ్ మంత్ర కొండా సురేఖ ఆరోపణలపై స్పందించాలని రాహుల్ ను డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని కేంద్రమంత్రి మండిపడ్డారు. సినీ పరిశ్రమను కాంగ్రెస్ ఏ విధంగా చూపించే ప్రయత్నాలు చేస్తోందో అర్ధమవుతోందని వైష్ణవ్ అన్నారు. సమంత విడాకులపై కొండాసురేఖ అంత ఘోరమైన ఆరోపణలు చేసినా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. అంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షన్ కు కేంద్రమంత్రి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ను పిక్చర్లోకి లాగుతున్నారు. పలువురు సినీ ప్రముఖులపై మంత్రి కొండాసురేఖ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతిని కలిగించినట్లు చెప్పారు. నిజానికి అశ్వనీకి తెలంగాణాతో ఎలాంటి సంబంధంలేదు. అయినా సరే స్పందించారంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షనే కారణమని చెప్పకతప్పదు. దేశానికి ఎంతో గర్వకారణమైన వినోదపరిశ్రమను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా చూస్తోందో కొండా ఆరోపణలు, వ్యాఖ్యలతో అందిరకీ తెలిసిందన్నారు. సమాజంలో ఇలాంటి విమర్శలకు తావులేదన్నారు. కొండా చేసిన వ్యాఖ్యల విషయంలో స్పందించకుండా ఉన్నారంటే ఆమె వ్యాఖ్యలకు మద్దతుగా ఉన్నట్లే కనిపిస్తోందని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు.

## సోయా మిల్క్ అమృతంతో సమానమే..!


హైదరాబాద్ : సోయా పాలు పూర్తిగా మొక్కల నుంచి లభించే ప్రోటీన్. శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన అమినో యాసిడ్స్ ఈ పాలలో ఉంటాయి. సోయా పాలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ పాలలో కాల్షియం, పొటాషియంలు పుష్కలంగా ఉంటాయి. సోయా పాలలో కొలస్ట్రాల్ అసలు ఉండదు. అలాగే శాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా చాలా తక్కువగా ఉంటాయి. సోయా పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అండాశయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అలెర్జీ, ఇతర చర్మ సమస్యలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఇందులో ఈస్ట్రోజెన్ అధిక పరిమాణంలో లభిస్తుంది. ఇది శరీరంలో హార్మోన్లను పెంచేందుకు సహాయపడుతుంది. కాబట్టి అతిగా ఈ పాలను తాగొద్దు. మోనోపాజ్ సమయంలో చాలా మంది మహిళలు బోలు ఎముక వ్యాధికి గురవుతారు. సోయా పాలు తాగడం వల్ల ఆ సమస్య రాకుండా ఉంటుంది. సోయా పాలలో కొవ్వులు తక్కువ. ప్రోటీన్లు, ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి సోయా పాలు మంచి ఆహారం. జుట్టు పెరుగుదలకు సోయా పాలు చాలా ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదులకు అవసరమయ్యే ప్రోటీన్లను సోయా పాలు కలిగి ఉంటాయి.సోయా పాలలోని కొన్ని సమ్మేళనాలు చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తాయి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. కాల్షియం శాతం ఎక్కువగా ఉండే సోయా పాలను క్రమం తప్పకుండా తాగితే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది.సోయాబీన్ పాలు ప్రతి రోజూ తాగితే శరీరంలో హిమోగ్లోబిన్‌ను పెంచుతాయి. ఇందులో ఫైబర్ వంటి మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి సులభంగా రక్తహీనత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతే కాకుండా సోయా మిల్క్ తాగడం వల్ల బరువు నిర్వహణ, మధుమేహం, చర్మానికి కూడా మేలు జరుగుతుంది.ఇందులో విటమిన్ బి12 అధిక పరిమాణంలో లభిస్తుంది. కాబట్టి ఈ పాలను ప్రతి రోజూ తాగడం వల్ల శరీర బలహీనత సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా శరీరం శక్తవంతంగా తయారవుతుంది. బరువు తగ్గాలనుకుంటే సోయాబీన్ పాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయి.

# రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు . గత ప్రభుత్వం హయాంలో రహదారులు, ప్రాజెక్టులు నిర్లక్షానికి గుర్యాయని. వాటిని పునరుద్ధరించి జాతీయ స్థాయిలో రహదారులు, ప్రాజెక్టులను పునరుద్ధరించాలని నిర్ణయానికివ వచ్చినట్లు తెలుస్తోంది. మళ్లీ విజన్ దిశగా అడుగులు వేయడం ప్రారంభించారు. నిన్న మొన్నటి వరకు అంటే సెప్టెంబరు మాసం అంతా కూడా రెండు కీలక విషయాలతోనే పాలన సరిపోయిం ది. దీంతో ప్రభుత్వం పరంగా పెద్దగా ఏమీ చేయలేకపోయారు. ఎలాంటి నిర్ణయాలు కూడా తీసుకోలేక పోయారు. సెప్టెంబరు 1 నుంచి 15 వరకు రాష్ట్రంలో వరదలు, తుఫానులతోనే కాలం గడిచిపోయింది. వీటి నుంచి ప్రజలను రక్షించడం.. సమీక్షలు.. సాయం అంటూ కాలం కరిగిపోయింది. దీనికితోడు కృష్ణానదిలో 4 ఐరన్ పడవల వ్యవహారం కూడా సర్కారుకు తలనొప్పిగా మారింది. ఈ విషయాల నుంచి కొంత బయటకు వచ్చే సమయంలో ఆ తర్వాత.. 15 రోజులు కూడా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం తెరమీదికి వచ్చింది. ఈ పరిణామాలతో సెప్టెంబరు మాసం అంతా కూడా గడిచి పోయింది. ఇక, ఇప్పుడు అక్టోబరు ప్రారంభం నుంచి చంద్రబాబు రూటు మార్చేశారు. ముందుగానే నిర్దేశించుకున్న మేరకు నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కీలకమైన రెండు నిర్ణయాలను అమలు చేసే దిశగా అడుగులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా పీ-4 పథకానికి ఆయన పచ్చ జెండా ఊపారు. దీని ప్రకారం.. పబ్లిక్-ప్రైవేట్-ప్రభుత్వం-పార్టనర్ షిప్(పీ-4) కింద రహదా రులను అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా స్టేట్ హైవేస్‌ను ఈ పథకం కిందే డెవలప్ చేసేందుకు మార్గనిర్దేశం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఆరు మాసాల్లో రోడ్లు అద్దాల్లా మెరిసేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, మరో కీలక నిర్ణయం గ్రోత్ రేట్‌ను 15 శాతానికి చేర్చడం. ప్రస్తుతం రాష్ట్ర గ్రోత్ రేట్ 7.8 శాతంగా ఉంది. అయితే.. మౌలిక వసతుల కల్పన,ఉపాధి, విద్యారంగాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా.. ప్రజల ఆదాయ వృద్ధి రేటు తదనుగుణంగా రాష్ట్ర వృద్ధిని కూడా 15 శాతానికి పెంచేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు. వచ్చేరెండున్నరేళ్లలో రాష్ట్ర స్థూల ఉత్పత్తులు కూడా పెంచనున్నారు. దీంతో రాష్ట్ర వృద్ధిని 15 శాతానికి పెంచాలని నిర్ణయించారు.

## ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వాలంతం

యాదాద్రి : విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహస్వామి అవతారం. నృసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్ధతి నాడు జరుపుకొంటారు. నరసింహస్వామి రూపంలో దేహం మానవ రూపం, తల సింహం రూపంలో అవతరించిన దేవుడు.నృసింహస్వామి మాహా శక్తి వంతమైన అవతారంగా చూడాలి. ఇదే రోజున విష్ణుమూర్తి హిరణ్యకశిపుడిని సంహరించి, ధర్మాన్ని నిలబెట్టాడు కాబట్టి నృసింహ జయంతిని వేడుకగా జరుపుకొంటారు. నృసింహ జయంతి వృత్తాంతం ప్రకారం ప్రహ్లాదుడి కోసం ఆయనజన్మించారు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణ కొరకు, దుష్టశిక్షణ కొరకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే 'శ్రీ' పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. హిరణ్యకశ్యపుడిని అంతమొందించి, ప్రహ్లాదుడినికాపాడే లక్ష్యంతో ఈ అవతారం ఏర్పడింది.



ఆధ్యాత్మికం

# అనునిత్యం రైతుల గురించి ఆలోచించే మహానుభావుడు రత్నాకర్ రావు

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి అక్టోబర్ 4, ( ది క్రైమ్ న్యూస్ ):** అనునిత్యం రైతుల గురించి ఆలోచించే మహానుభావుడు రత్నాకర్ రావు అని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా శుక్రవారం రోజున ధర్మపురిలోని రత్నాకర్ రావు గారి విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని జువ్వాడి కృష్ణ రావు తో కలిసి రత్నాకర్ రావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మపురి పట్టణానికి చెందిన మల్లికార్జున్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శ్రీవాణి విద్యాలయం మరియు అంగ్లోవేదిక్ కన్వెంట్ హై స్కూల్ యాజమాన్యాల ద్వారా సేకరించిన 65 వెల రూపాయల నగదును లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు కీ.శే రత్నాకర్ రావు గారికి నాకు ఆత్మీయ అనుబంధం ఉందని, శ్రీధర్ బాబు గారి ద్వారా నాకు రత్నాకర్ రావు గారు పరిచయమని, నేను ఎన్నికల్లో ఓటమి చెందినప్పుడు కూడా నాకు ఎంతో ధైర్యాన్ని అందించిన మంచి వ్యక్తి అని, రైతుల అభివృద్ధి, ఏ పంటలు వేస్తే అధిక లాభాలు పొందుతారు, వంటి ఎప్పుడు రైతుల గురించి ఆలోచించే గొప్ప నాయకులు రత్నాకర్ రావు గారని, పెద్దమనిషి భౌతికంగ మన మధ్య లేనప్పటికీ వారి ఆలోచన విధానం, మనం ఆచరణలో పెట్టినప్పుడే అదే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. అనునిత్యం రైతుల గురించి ఆలోచించే మహానుభావుడు రత్నాకర్ రావు గారని సాగు తాగునీటి కోసం జువ్వడి కృషి చరిత్ర పుటలలో నిలిచి పోతుందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# గాయత్రి రూపంలో దర్శనమిచ్చి పూజలు అందుకున్న దుర్గామాత



**ఎండపల్లి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్ ):** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని పాత హనుమాన్ ఆలయం సమీపంలోని అమ్మవారి మండపం వద్ద శుక్రవారం రెండవ రోజు అమ్మవారు గాయిత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చి పూజాలు అందుకున్నారు. ఈ క్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి రెండవ రోజు కాంగ్రెస్ నాయకులు సంఘ రమేష్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గాయిత్రి రూపంలో దర్శమిచ్చిన అమ్మవారికి వినయ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి పంటల దిగుబడి ఇచ్చి గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని, అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి సహకరించిన విగ్రహ దాతలు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ (బొంబోయ్ సతీష్) హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులకు, నాయకులు ఏలేటి చంద్రా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి పట్టభద్రుడు తన 5ఓటు నమోదు చేసుకోవాలి

## - నిరుద్యోగులకు ఆల్ఫోర్స్ ఉచిత కోచింగ్ సెంటర్లు
## - ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ
## - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్, అక్టోబర్ 04( ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి ప్రతి జిల్లా కేంద్రంలో ఆల్ఫోర్స్ ఉచిత స్టడీ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆర్యవైశ్య భవన్లో ఓటు నమోదు పై అవగాహన సమావేశాన్ని ఆర్యవైశ్య సంఘం యువతతో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పట్టబద్దుల ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకునే ప్రక్రియ కీలకంగా ఉందని ప్రతి ఒక్కరూ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గతంలో ఎంతోమంది అవగాహన లేక ఓటు నమోదు చేసుకోలేదన్నారు ఈ విషయంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత హైదరాబాద్ వెళ్లి డబ్బులు వెచ్చించి కోచింగ్ సెంటర్లలో చదువుకునే పరిస్థితి లేక ఎంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను చూస్తున్నామన్నారు . జీవో నెంబర్ 317 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 3,000 మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్య దారుణంగా ఉందని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కార మార్గం దిశగా ముందుకు పోతామన్నారు విద్యారంగంలో గత 35 ఏళ్లుగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నాకు రాజకీయంగా అండగా నిలబడండి నేనేంటో నిరూపిస్తానన్నారు. నిరుద్యోగులు యువత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రణాళికబద్ధంగా ముందుకుపోయి వారి సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే తనకు ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి రూపాయి నిరుద్యోగులకు ఖర్చు చేస్తానన్నారు డబ్బుల కోసం రాజకీయాల్లోకి రావడం లేదని విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చాను అని అన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం స్థానిక వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. యువజన సంఘం నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సంపూర్ణంగా మద్దతు పలికారు . కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి భాస్కర్ ,పల్ల మురళి, అల్లంకి సత్యనారాయణ, నాగమల్ల ప్రశాంత్, అల్లంకి అరుణ్ ,శివరాత్రి ప్రసాద్ ,సందీప్ ,పల్ల సురేష్ ,లింగమూర్తి ,పల్ల కిషన్, కొమురవెల్లి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



# యువత వ్యాపారాల్లో రాణించాలి

## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** యువత వాణిజ్య వ్యాపారాల్లో రాణించాలి అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ ఎక్స్ రోడ్ వద్ద కాల్వ శ్రీరాంపూర్ నాగరాజు రమేష్ లు సూపర్ బజార్ ను పెట్టడంతో మంత్రి శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువత ఉద్యోగాల పైనే ఆధారపడకుండా వాణిజ్య వ్యాపారాల్లో రాణించాలని పేర్కొన్నారు. వ్యాపారాల్లో మంచి లాభాలు గడించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం దొరకాలంటే ఈ రోజుల్లో చాలా కష్టంగా మారిందని దీంతో యువత సైతం వ్యాపారాల వైపు మొగ్గు చూపుతున్నారని శ్రీధర్ బాబు అన్నారు. సూపర్ బజార్ కమాన్ పూర్ లో పెద్ద ఎత్తున పెట్టడం ఆశ నియమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, కటకం రవీందర్, రంగు సత్యం, కుక్క రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**ధర్మపురి అక్టోబర్ 4, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలో ని శ్రీ వాణివిద్యాలయం పాఠశాలలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించటం జరిగిందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి మరియు పరిసర గ్రామాల నుండి 137 మందికి పరీక్షలు జరిపి అందులో 44 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి దవాఖానకు తీసుకువెళ్లడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రములో మున్సిపల్ చైర్మన్ సంగి సతెమ్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, సెక్రటరీ స్తంభంకాడి రమేష్, ట్రెజరర్ సిరుప రాజన్న, ఆర్సీ రాజేందర్, జేడీసీ ఐ. రామకృష్ణ, డీసీ. జక్కు రవీందర్, పిన్న శ్రీనివాస్, ఎస్. దినేష్, వొజ్జల మోహన్, బీమానాతి అశోక్, ఈ. వినోదరావు, వెంకటేశ్వర్లు, బి. మనోహర్ రావు, గట్ల శ్రీనివాస్, మామిడాల రవీందర్, మంతెన శ్రీనివాస్, కట్ట శ్రీహరి, సజ్జరావు, వినయ్, హరినాథ్, శ్రీనివాస్, వెంకటరమణ, పైడి మారుతీ, శ్రీకర్, సాయికృష్ణ, శంకరయ్య, శ్రవణ్, సంగి శేకర్, రామగిరి నరేష్ పాల్గొన్నారు.

## ఓసీపీ-వన్‌లో దుర్గామాత వద్ద హోమగుండం ఏర్పాటు



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ-వన్ ప్రాజక్ట్ లో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఉదయం ప్రాజక్ట్ ఆవరణలోని మైసమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఆలయ అర్చకులు జగన్నాథ చార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి, పంచ లోహంతో తయారు చేయించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ప్రాజక్ట్ మేనేజర్ ఉదయ్ అర్జున్, ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, ఏఐటీయూసీ పిట్ కమిటీ కార్యదర్శి డి.టీ.రావు, రక్షణ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ పీఓ సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, ఆలయ కమిటీసభ్యులుగిటుకుశ్రీనివాస్,పి.సంజీవ్‌కుమార్,అజ్మీరకృష్ణ,ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ డిపార్ట్మెంట్ సాంకేతిక సమస్యను వెంటనే పరిష్కరించాలి

## - లేబర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న భవన నిర్మాణ కార్మికులు
## - బూడిద గణేష్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** గత నెల రోజులుగా లేబర్ డిపార్ట్మెంట్లో ఇంటర్నెట్ సాంకేతిక సమస్య తలెత్తుతుంది.దీని వల్ల భవన నిర్మాణ కార్మికులు దరఖాస్తుదారులు మీసేవ కేంద్రాల చుట్టూ మరియు లేబర్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతూ నిరాశ చెందుతూ...ఏం చేయాలో తెలియక వెను తిరిగి వెళ్లిపోతున్నారు. లబ్ధిదారులు క్లైమ్ చేసుకునే విషయంలో గడువు దాటిపోతే స్కీంకు దూరమవుతారని దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే లేబర్ డిపార్ట్మెంట్లో నెలకొన్న ఇంటర్నెట్ సాంకేతిక సమస్యను పరిష్కరించాలని ఇట్టి విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను అందరిని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్బంగా హెచ్చరించారు.

# గిరిజనులకు చేరువగా ప్రభుత్వ వైద్యం

## - పి హెచ్ సి లను పెంచే యోచనలో ప్రభుత్వం
## - ఐటిడిఎ పిఓ బి.రాహుల్ వెల్లడి



**చర్ల, (ది క్రైమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను భద్రాచలం ఐ టి డి ఏ, పి ఓ బి రాహుల్ శుక్రవారం సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించడం జరిగిందని అన్నారు.చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు,మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 15, 20 రోజుల్లో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం చేపడుతామని,ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు అదనంగా ఇన్సెంటివ్స్ ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.భద్రాచలం ఐటిడిఎ పరిధిలోని ప్రతి సబ్ సెంటర్, పి హెచ్ సి,సి హెచ్ సి సెంటర్లకు ప్రతి గ్రామం నుండి రోగులు 15 నిమిషాల్లో చేరుకునేలా ఇంకా అవసరమైన చోట నాలుగు పిహెచ్ సీ లు రెండు సి హెచ్‌సిలు ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మందుల కొరతతో ఆసుపత్రుల్లో ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగూడెంలో డ్రగ్ స్టోర్‌ను ఏర్పాటు చేశామని దానిని దసరా లోపే మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో పాటు భద్రాచ లంలో మినీ డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని దీంతో రానున్న రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకొరత తీరనున్నట్లు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక తెలంగాణ కూడలి నుండి ఆటో ట్రాలీ అడ్డా వరకు సింగరేణి యాజమాన్యం చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం 15వ డివిజన్ కార్పొరేటర్ బి. శంకర్ నాయక్ ప్రారంభించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెటి రాజేష్, సీహెచ్. సదానందం, తిరుపతి రెడ్డి, ఎ. రాములు, డి. చక్రపాణి, ఇరికి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పోదలు తొలగింపు




**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో బతుకమ్మ నిమజ్జనం కొరకు గురువారం చెట్లపొదలను తొలగించి, దారినిచదును చేశారు. గ్రామంలో ప్రవ హిస్తున్న వాగుదారి ముళ్ల పోదలతో కమ్ముకుపోయి ఉన్న పరిస్థితిని మండల కాంగ్రెస్ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం మండల ప్రత్యేకాధికారి, డిపిఓ వీరా బుచ్చాయ్య దృష్టికి తీసుకెళ్ళి, జేసిబి సహాయంతో దారిని చదును చేశారు.

# రూ. 4 కోట్ల గంజాయి దగ్ధం

## - మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 1065.13 కేజీల గంజాయి దాహనం



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం, కొత్తగూడెం జి ల్లాల ఎక్సైజ్ అధికారులు, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ టీమ్‌లు కలిసి పట్టుకున్న గంజాయిని ఉన్నతాధికారుల అదేశాల మేరకు దగ్ధం చేశారు. ఖమ్మంలో గంజాయిని, రంగారెడ్డి జి ల్లాలో రూ.1.87 కోట్ల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశారు. భద్రాది కొత్తగూడెం జి ల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 1065.13 కేజీల గంజాయిని శుక్రవారం దగ్ధం చేశారు. భద్రాది కొత్తగూడెం పరిధిలోని పాల్వంచ, అశ్వరావుపేట, మణుగూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 22 కేసుల్లో పట్టుకున్న గంజాయిని డైరెక్టర్ ఆఫ్ ఎన్‌పోర్స్‌మెంట్ విబి కమలాసన్‌రెడ్డి అదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్ దగ్గరుండి గంజాయిని దగ్ధం చేయించారు. హ్రప్రభుత్వ అమోదిత డిస్ట్రాయిడ్ కన్సటింగ్ ఖమ్మంలోని టీఎన్‌టీయుసి ఎడ్ల్యుఎస్ కంపెనీ లో గంజాయిని దగ్ధం చేయించారు. దహనం చేయబ డిన గంజాయి విలువ రూ.4 కోట్ల మేర ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనాలు వేశారు. పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 కేసుల్లో 1036.43 కిలోల గంజాయి, ఆశ్వరావుపేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసులో 2.8 కిలోల గంజాయి, మణుగూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసుల్లో 25.9 కిలోల గంజాయిని దగ్ధం చేయించారు. మొత్తం 22 కేసుల్లో 1065.13 కిలోల గంజాయిని దాహనం కాబడింది. అసిస్టేంట్ కమిషనర్‌తో పాటు ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యతో పాటు ఇతర సీఐలు, ఎస్సైలు ఈ గంజాయి దహనం కేసులో పాల్గన్నారు. ఆక్టోబ రు 1న ఇదే ఖమ్మంలో రూ. 2.80 కోట్ల విలువ చేసే 1120 కిలో గంజాయిని కూడ దగ్ధం చేయించారు. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జి ల్లాలో రూ. 6.80 కోట్ల విలువ చేసే 2185 కిలోల గంజాయి దాహనం కాబడింది.



# ఆశీర్వదించండి ... అండగా ఉంటా

## - మైనింగ్ యూనివర్శిటీ కోసం కృషి చేస్తా
## - ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా వి. నరేందర్ రెడ్డి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మైనింగ్ యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు... శుక్రవారం గోదావరిఖనిలో పలు ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమైనారు.. సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ లో స్థానిక యువతకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం పోరాడుతానని ఇక్కడి ఉద్యోగాల్లో 80% ఉద్యోగాలు స్థానిక యువతకు ఇప్పిచ్చే విధంగా ప్రయత్నిస్తానని వెల్లడించారు. సింగరేణి, ఎన్టీపీసీ ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చేస్తానన్నారు. పోటీ పరీక్షలకు గ్రూప్స్ నుండి సివిల్స్ స్థాయి వరకు ప్రిపేర్ అయ్యే విధంగా సెంట్రల్ లైబ్రరీ నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తాన్నారు.. తాను 34 సంవత్సరాలు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడం తో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు.. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని.. ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రజాసేవ చేయడానికి తను మంచి ఆలోచన తో రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు..తనకు ఒకసారి అవకాశంకల్పించి ఆధరిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని పునరుద్ఘాటించారు.... పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని. ఆవేదన వ్యక్తం చేశారు.. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని నిరుద్యోగులంతా నిరాశ నిస్పహలతో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.. డిగ్రీలు, పీజీ లు బీఈడీలు పి హెచ్ డి లు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అన్నారు.. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు.... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమానులు 3సంవత్సరాలనుండి స్కాలర్షిప్ బకాయలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.... రాను రాను పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓట్ల పై నమ్మకం రావడం లేదని అన్నారు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### - మండల వ్యవసాయాధికారి అనూష



**ముత్తారం.అక్టోబర్.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ వద్ద రైతులకు ఆయిల్ పామ్ పంట గురించి శుక్రవారం రోజున మండల వ్యవసాయ అధికారి అనూష అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతిపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ కంపెనీకి శంకుస్థాపన జరిగిందని,ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు ఇది పెద్ద ధీమా అన్నారు. ఆయిల్ పామ్ పంట పెట్టాలనుకునే రైతులు మొక్కల కోసం డిడి డబ్బులు ఎకరానికి 1140 రూపాయలు కట్టాలని,ఇన్ని రోజులు డ్రిప్ డిడి ఎకరాకు రూ.10వేల నుంచి 12 వేలు కట్టే వారు ఐతే డిడి డబ్బులు రైతుల బదులు కంపెనీ కట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఇఓ శ్రీలేఖ,రైతులు ఉన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా ఎ.శ్రీనివాస్.



**ముత్తారం.అక్టోబర్.04.(ది క్రైమ్ న్యూస్):** పి ఆర్ టి యు కు అనుబంధంగా తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఐక్యతతో ఆవిర్భవించిన తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ (టిఎంటియు) పెద్దపల్లి జిల్లా కమిటీ శుక్రవారం ఎన్నికయ్యింది.జిల్లా కమిటీలో జిల్లా అధ్యక్షునితో పాటు ముత్తారం మండలానికి చెందిన మరో ముగ్గురికి కీలక పదవులు దక్కాయి.జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్‌కు చెందిన ఎ.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదేవిధంగా అసోసియేట్ ప్రెసిడెంట్ గా దరియాపూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఎన్.నిర్మల,వైస్ ప్రెసిడెంట్ గా ఎం.చైతన్య,సెక్రటరీగా రాజగోపాల్ ఎన్నికయ్యారు.వీరికి జిల్లా కమిటీ కీలక పదవులు దక్కడం పట్ల పలువురు అభినందించారు.

# ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలపై వేటు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో పోలీసుల ప్రక్షాళన మొదలైంది. అక్రమ దాడులను దుర్వినియోగం చేస్తున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2లోని తొమ్మిది జిల్లాల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను వీఆర్‌వోలుగా కొనసాగిస్తూ మల్టీజోన్-2 ఐజీపీ వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో పెట్టినవారిలో సంగారెడ్డి రూరల్, తాండూరు రూరల్, తాండూరు టౌన్ సీఐలతో పాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్, వాడపల్లి, హాలియా ఎస్ఐలుగా ఉన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఐజీ తెలిపారు. త్వరలో వారిని లూప్‌లైన్‌కు బదిలీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఒక సీఐ, 14 మంది ఎస్సైలు బదిలీ అయిన సంగతి తెలిసిందే.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి గండి పడుతుంది. అదేవిధంగా వాగులు, నదీ ప్రాంతాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ సీరియస్‌గా ఉన్నారని ఐజీ తెలిపారు. ఇప్పటికే నేరస్తులతో పనిచేసిన ఆదివాదేవిపల్లి, వేములపల్లి, నారత్‌పల్లి, చండూరు, మాడుగులపల్లి, తిప్పర్తి, చింతలపాలెం, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, అచ్చంపేట, బొంరాస్‌పేట, తండు ఆర్, చిన్నంబావి ఎస్సైలను ఐజీ బదిలీ చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఐజీ హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే రహస్య విచారణ జరుగుతోందని తెలిపారు. స్థానికంగానే కాకుండా అంతర్రాష్ట్రానికి కూడా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ప్రధాన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలను ఐజీ సత్యనారాయణ ఆదేశించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా, జూదం, మట్కాను పూర్తిగా నిషేధించాలి. పేకాట, మట్కా ఆడితే సంబంధిత పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే వికారాబాద్ మర్పల్లిలోని ఓ గెస్ట్ హౌస్ లో పేకాట నడుపుతున్న ప్రభాకర్ సాతే, రఫిక్ లకు ఐజీ సత్యనారాయణ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. రఫీపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేశారు. ఇదిలావుంటే బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఐజీ సత్యనారాయణ అన్నారు. ఈ క్రమంలో వికారాబాద్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పై వేటు వేశారు. సీఐ నాగరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో విచారణలో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడిన జోగిపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.నాగరాజుపై సస్పెన్షన్ వేటు పడింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం పరామర్శించారు. ఇందులో రామయ్య పల్లిలో రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆ రెల్లి దేవక్క మామ కాంగ్రెస్ నాయకుడు కొమురయ్య తండ్రి ఆరెల్లి వెంకటి ఇటీవలే మృతి చెందగా కొమురయ్య ఇంటికి వెళ్లి వెంకటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రామగిరి మండలం లద్నాపూర్ గ్రామం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకరయ్య మృతిచెందగా శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల.తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్న, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, కలవేనా శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా డిజిటల్ కార్డుల సర్వే



**తిమ్మాపూర్ అక్టోబర్ 04 (క్రైమ్ న్యూస్ ):** పకడ్బందీగా డిజిటల్ కార్డు సర్వే ఇంటింటా నిర్వహిస్తున్నామని తిమ్మాపూర్ తాహసీల్దార్ విజయ్ అన్నారు.. తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో తిమ్మాపూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందు పరుస్తున్నామని ఇంటి నెంబర్, చిరునామా, కుటుంబ యజమాని, కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా నమోదు చేస్తూన్నామని, నిర్ణీత సమయంలోగా సర్వేను పూర్తి చేస్తామని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహింస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ సు రేందర్, ఏవో సురేందర్ రెడ్డి, ఆర్ఐ రజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**సుల్తానాబాద్, అక్టోబర్ 04( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెద్ది పార్థు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక కావడం జరిగింది. శుక్రవారం జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాల స్థాయి ఎస్జీఎఫ్ టైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది. అండర్ 19 విభాగం నుండి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ చదువుతున్న విద్యార్థి పెద్ది పార్థు ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## భారత్ పర్యటనకు రానున్న మాల్దీవుల అధ్యక్షుడు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించె అవకాశం

**న్యూఢిల్లీ,(ది క్రైమ్ న్యూస్):** మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు వస్తున్నారు. ద్వైపాక్షిక సంబంధాల కోసం ఆయన ఇండియాలో తొలి పర్యటన చేయబోతున్నారు. జూన్‌లో ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి వచ్చి వెళ్లిపోయారు. ఇప్పుడు ద్వైపాక్షిక సంబంధాల కోసం భారత్‌లో పర్యటించబోతున్నారు. అక్టోబర్ 6 నుంచి 10 వరకు ఇండియాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా భారత్‌లోని పలు ప్రాంతాలను సందర్శించనున్నారు.ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మాల్దీవుల మంత్రులు ఇష్టానుసారంగా నోరుపారేసుకున్నారు. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా భారతీయులు మాల్దీవులు వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి మాల్దీవుల పర్యాటకం తీవ్రంగా దెబ్బతింటూ వస్తుంది. అంతేకాకుండా ముయిజ్జు.. చైనాకు అనుకూలంగా వ్యవహరించడం కూడా భారతీయులకు రుచించలేదు. దీంతో మాల్దీవుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక గత్యంతరం లేక ముయిజ్జు భారత్‌తో సంబంధాలు పెంచుకునేందుకు తహతహలాడుతున్నారు. దాదాపు ఐదు రోజుల పర్యటన కోసం ముయిజ్జు భారత్‌కు వస్తున్నారు. ఈ పర్యటనలో ప్రాముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ 6 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. భారత్‌లో తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదేనని పేర్కొంది. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా సమావేశమం కానున్నారు. పర్యటనలో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ప్రధాని మోడీతో ముయిజ్జు చర్చలు జరపనున్నారు. ఇక వ్యాపార కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ముంబై, బెంగళూరు ప్రాంతాలను కూడా సందర్శిస్తారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఇటీవల మాల్దీవులను సందర్శించారు. అధ్యక్షుడు ముయిజ్జు గత సంవత్సరం నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ నుంచి ఇదే తొలి పర్యటన. ఇరు దేశాల సంబంధాలపై చర్చించారు. ఇరు దేశాలు అభివృద్ధి సహకారాన్ని పంచుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది.

# సింగరేణి కార్మికుల జీవితాల్లో
# కాంగ్రెస్ సర్కార్ చీకటిమయంకు ప్రయత్నం

- నమ్మితే కార్మికులను నట్టేటా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సింగరేణి లాభాల్లో 50 శాతం కోత విధించి కార్మికులను మోసం చేసింది రేవంత్ సర్కార్
- సింగరేణి నికర లభాల్లో 33 శాతం వాటా చెల్లించాలని 6 వతేదిన గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ టి.బి.జి.కె.ఎస్ నిరసన దీక్ష
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** దేశానికి వెలుగులు నింపుతుంది సింగరేణి గని కార్మికులు సింగరేణి నికర లాభాల్లో 33 శాతం చెల్లించకుండా మోసం చేస్తూ కార్మికుల జీవితాలను చీకటిమయంగా మార్చేంచేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నాలు చెస్తుందని రామగుండం మాజీ శాసనసభ్యులు రామగుండం బిఆర్ఎస్ ఇంచార్జ్ పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు 33 శాతం బోనస్ ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మోసపూరిత మాటలు చెప్పిందని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని బొగ్గుపాలు చేసిన రేవంత్ సర్కార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులను నమ్మించి నట్టేట ముంచిందిని, సింగరేణి లాభాలను భారీ మొత్తంలో (33 శాతం) కార్మికులకు పంచుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ఈ సంవత్సరం లాభాలు పెరిగినప్పటికీ కార్మికులకు మాత్రం అందించింది మాత్రం కొంతేనన్నారు. గత 15 ఏళ్లలో ఈసారే అత్యంత తక్కువ మొత్తంలో (కేవలం 16.9 శాతం) లాభాలు కార్మికులకు అందాయని ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం అలాగే 2022-23లో 2,222 కోట్ల లాభాలు వస్తే కార్మికులకు ఏకంగా 32 శాతం ప్రకటించారని తెలిపారు. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బటాలో పట్టించి కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను అందించింది కెసిఆర్ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరినీ మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ సర్కారు సింగరేణి కార్మికుల చెమట కష్టాన్ని దోచుకుందనని మండిపడ్డారు. 2023-24 సంవత్సరానికి సింగరేణి సంస్థకు 24,701 కోట్ల నికర లాభం వస్తే అం దులో కేవలం 796 కోట్లు కార్మికులకు ఇచ్చి 33 శాతం ఇచ్చామని అబద్దాలు చెబుతోందని విమర్శించారు. సింగరేణి సంస్థ 2022-23 వార్షిక సంవత్సరంలో 72,222 కోట్ల లాభాలు ఆర్జిం చిందని చెప్పారు. అదే 2023-24 వార్షిక సంవత్స రానికి 74,701 కోట్లు నికర లాభం వచ్చినట్లు ప్రభు త్వం పేర్కొన్నదని, అందులో కార్మికులకు 33శాతం వాటా అంటే 1,550 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంద న్నారు. కానీ కేవలం 796 కోట్లు మాత్రమే ఇవ్వడం ఎమిటని ప్రశ్నించారు. ప్రతి కార్మి కుడికి లాభాల్లో వాటా కింద 4లక్షలు రావాల్సి ఉం దని, కానీ ప్రభుత్వం చేసిన మోసానికి ఒక్కొక్కరికి 2ల క్షలు లాభాలు తగ్గించబడ్డాయని ఆరోపించారు. గత 15 ఏళ్లలో ఈసారే అత్యంత తక్కువ మొత్తంలో (కేవలం 16.9 శాతం) లాభాలు కార్మికులకు అందాయని తెలిపారు. సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత తొలి సిఎం కేసీఆర్ అన్నారు. సింగరేణి లో జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు తిరిగి అమలు చేసి సింగరేణి వారసులు ఉద్యోగాలు కల్పించింది కేసీఆర్ అన్నారు. 2023-2024వచ్చిన లాభాలు - 4,701 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 796 కోట్లని వాటా 16.90 శాతం , 2022-23 వచ్చిన లాభాలు - 2,222 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 700 కోట్లు వాటా 32 శాతం 2021-2022వచ్చిన లాభాలు 1227 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 368 కోట్ల వాటా 30 శాతం 2020-21 వచ్చిన లాభాలు 272.64 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 79.07 కోట్లు వాటా 29శాతం 2019-20 వచ్చిన లాభాలు - 993 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 278 కోట్ల వాటా 28 శాతం, 2018-19 వచ్చిన లాభాలు 1765 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 494 కోట్ల వాటా 28 శాతం, 2017-18 వచ్చిన లాభాలు - 1212 కోట్లు కార్మికులకు పంచిన వాటా 327 కోట్లు కాగా వాటా 27 శాతం 2016-17వచ్చిన లాభాలు - 395 కోట్లు కాగా కార్మికులకు పంచిన వాటా 99 కోట్లు వాటా శాతం - 25 శాతం 2015-16 వచ్చిన లాభాలు - 1066 కోట్లు కార్మికులకు పంచిన వాటా 245 కోట్లు వాటా 23 శాతం 2014-15 వచ్చిన లాభాలు - 490 కోట్ల ని కార్మికులకు పంచిన వాటా 103 కోట్లు వాటా 21 శాతం మని పెర్కోన్నారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది చేదు కబురని, సింగరేణి సంస్థ లాభాల వాటాలో 50 శాతం కోత విధించడడాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర చాలా కీలకమని సింగరేణి కార్మికుల సకల జనుల సమ్మె కారణం తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మకం అన్నారు.సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పని చేస్తుందన్నారు. 2023-24లో వచ్చిన సింగరేణి సంస్థ లాభాలు 4,701 కోట్లల్లో కార్మికులకు 33 శాతం బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 వ తేది అదివారం రోజునా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ టి.బి.జి.కె.ఎస్ నిరసన దీక్ష చేపడుతున్నమని తెలిపారు. ఈ దీక్షలో సింగరేణి కార్మికులు సకల జనులంతా పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ గాధం విజయ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు పర్లపల్లి రవి నునె కొంరయ్య అచ్చే వేణు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ కుదుదుల శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ గంపుల లక్ష్మి కోడి రామకృష్ణ నిట్టూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలపై ప్రధాని భద్రతా సమావేశం!

**న్యూఢిల్లీ,(ది క్రైమ్ న్యూస్):** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి భద్రతా సమావేశాన్ని పిలిచి ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి తరువాత పెరిగిన శత్రుత్వాలపై హోం మంత్రి, రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి, ఆర్థిక మంత్రి, జాతీయ భద్రతా సలహాదారుతో కూడిన కమిటీతో పాటు ప్రధాని చర్చించారు. దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారతదేశం అన్ని పార్టీలను కోరింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం చమురు, పెట్రోలియంలతో పాటు దాని ఉత్పత్తుల వాణిజ్య షిప్పింగ్, సరఫరా గొలుసులపై ప్రభావం చూపుతుందని కూడా సమావేశంలో చర్చించారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఎర్ర సముద్రంతోపాటు ఏడెన్ గల్ఫ్ లోని కీలక మార్గాల్లో విస్తృత వాణిజ్య అంతరాయాలకు భారతదేశం సిద్ధంగా ఉందని అభిప్రయపడ్డారు. ఈ వివాదం సరుకు రవాణా ఛార్జీలలో గణనీయమైన పెరుగుదలకు దారితీయవచ్చు. లెబనాన్ లోని ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉంది. వారు ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ మార్గాల ద్వారా వస్తువులను రవాణా చేసే వ్యాపార నౌకలపై చాలా దాడులకు బాధ్యత వహిస్తారు. గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇరాన్ మద్దతుగల హౌతీ మిలీషియా ఈ ప్రాంతంలో ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగించింది. ఇది భారతదేశంలో పెట్రోలియం ఎగుమతులపై మాత్రమే ప్రభావం చూపింది.గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై పాలస్తీనా సాయుధ సమూహం హమాస్ దాడి చేసినప్పటి నుండి ఇజ్రాయెల్ నిరంతరం గాజాపై బాంబు దాడి చేస్తోంది. ఇందులో 40 వేల మందికి పైగా మరణించారు. లెబనాన్ లోని ఇరాన్ మద్దతుగల సాయుధ సమూహం హిజ్బుల్లా, పాలస్తీనాకు మద్దతుగా వచ్చినందుకు ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ప్రారంభించింది. దీని కారణంగా, ఇజ్రాయెల్ లెబనాన్‌పై లక్షిత భూదాడులను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే హిజ్బుల్లా యొక్క 7 కమాండర్లను చంపింది.

# ఎల్ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మిస్తోంది ఎయిర్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడి



**న్యూఢిల్లీ,(ది క్రైమ్ న్యూస్):** వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (%ాజూాం%) ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వెళ్లే మీడియం-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిజైల్స్ (ఎంఆర్ఎస్ఏఎం), ఆకాష్ మిసైల్ సిస్టమ్ ను ప్రవేశపెట్టే ప్రక్రియ జరుగుతోందన్నారు. భారత్ అనవసరంగా దాడులకు వెళ్లదని, మనల్ని వెనక్కి నెట్టే ప్రయత్నం చేసినప్పుడే దానికి దీటుగా స్పందించాల్సి వస్తుందని పరోక్షంగా చైనాను ఉద్దేశించి అన్నారు. అందుకు సంబంధించిన తమ ప్లాన్స్ తమకు ఉంటాయని చెప్పారు. వారికంటే మనం మంచి శిక్షణ ఇవ్వగలుగుతున్నామని కచ్చితంగా చెప్పగలనని అన్నారు. టెక్నాలజీ పరంగా ప్రస్తుతానికి కొంత వెనకబడినప్పటికీ దానిని అధిగమిస్తామన్నారు. ప్రొడక్షన్ రేట్లకు సంబంధించి కొంత వెనకబడినా పురోగమిస్తామన్నారు. వీటికి సమయం పడుతుందని, రాత్రికి రాత్రే అన్నీ పూర్తికావని చెప్పారు.

# నేడు హర్యానా పోలింగ్..

## పోలింగ్ కేంద్రాలవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు

**హర్యానా,(ది క్రైమ్ న్యూస్):**దేశంలో నేడు మరో రసవత్తర పోరుకు హర్యానా రాష్ట్రం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశ ప్రజల చూపు హర్యానాపై ఫోకస్ మళ్లింది. ఇక్కడ కాంగ్రెస్-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఒకే విడతలో సెప్టెంబర్ 5(శనివారం) పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తీసుకుని పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. హర్యానాలో కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీగా ప్రచారం చేశాయి. మరొకసారి అధికారం కోసం బీజేపీ కృషి చేయగా.. అధికారం ఛేజిక్కించుకోవాలని కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నం చేసింది. అలాగే ఆప్ కూడా కొన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. కొన్ని స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ, అమిత్ షా, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే లాంటి ముఖ్యమైన నేతలంతా ప్రచారంలో దూసుకుపోయారు. రెండు పార్టీలు కూడా మాటల తూటాలు పేల్చుకున్నారు. ఇక భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ ఎన్నికల బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నిలబడ్డారు.ఇక హర్యానా ఎన్నికలు ముగియగానే ఎగ్జిట్స్ పోల్స్ విడుదల కానున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో మూడు విడతలగా పోలింగ్ జరిగింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న ప్రశాంతంగా ఓటింగ్ ముగిసింది. ఇక్కడ భారీగానే ఓటింగ్ నమోదైంది. శనివారం సాయంత్రం 5గంటల తర్వాత హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎగ్జిట్ పోల్స్ విడుదలకానున్నాయి.మరీఈసారిప్రజలుఎవరికీ అధికారం కట్టబెట్టనున్నారో చూడాలి.

# ఉత్తరప్రదేశ్‌లో ఢీకొన్న ట్రక్కు, ట్రాక్టర్ ప్రమాదంలో 10 మంది కార్మికులు మృతి!

**మీర్జాపూర్,(ది క్రైమ్ న్యూస్):** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి ట్రక్కు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో 10 మంది కూలీలు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వార్త అందిన వెంటనే పోలీసు బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. అనంతరం సహాయ, సహాయక చర్యలు ప్రారంభించారు. మిర్జాపూర్ %-% వారణాసి సరిహద్దులోని కచ్వాన్, మీర్జామురాద్ మధ్య జిటి రోడ్డులో తెల్లవారుజామున 1 గంటలకు ప్రమాదం జరిగిందని మిర్జాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్‌పి) అభినందన్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.., భదోహి జిల్లాలో నిర్మాణ పనులు చేసి తిరిగి వస్తున్న ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు ఉన్నారు. వారి వాహనాన్ని వెనుక నుండి ట్రక్కు ఢీకొట్టింది. దాని కారణంగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తున్న 13 మందిలో 10 మంది మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే ట్రామా సెంటర్, వారణాసికి పంపారు. అక్కడ వారి పరిస్థితి సాధారణంగా ఉందని సమాచారం. ప్రమాదం తర్వాత ట్రక్కు బాగా దెబ్బతిన్నదని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) ఓపీ సింగ్ తెలిపారు. ఇటాహ్ జిల్లా నుంచి వస్తున్న ట్రక్కులో గాజు షీట్లు లోడ్ చేశారు. ఘటన తర్వాత లారీ డ్రైవర్, సహాయకులు అక్కడి నుంచి పరారయ్యారు. మృతులను భాను ప్రతాప్ (25), వికాస్ కుమార్ (20), అనిల్ కుమార్ (35), సూరజ్ కుమార్ (22), సనోహర్ (25), రాకేష్ కుమార్ (25), ప్రేమ్ కుమార్ (40), రాహుల్ కుమార్, అలియాస్ టిల్లు (26), నితిన్ కుమార్ (22), రోషన్ కుమార్ (17) లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఆకాష్ కుమార్, జమున్, అజయ్ సరోజ్ గాయపడ్డారు. వీరంతా వారణాసి జిల్లా వాసులు.





# జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను అట్టహసంగా నిర్వహించారు. ఉదయం నుంచి కళాశాలలో పూలను సేకరించడం, బతుకమ్మలను పేర్చుతూ విద్యార్థినులు బిజి బిజిగా గడిపారు. హౌజ్కీపింగ్, సెక్యూరిటీ మహిళా గార్డులు, బ్రాంచ్ల వారీగా బతుకమ్మలను పోటీపడి పేర్చారు. డిపార్ట్మెంట్ నుంచి బతుకమ్మలతో ఊరేగింపుగా కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య-క్రీడా ప్రాంగణానికి చేరుకున్నారు. పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడుతూ' అందర్ని అలరించారు. మధ్యాహ్నం ప్రారంభమైన బతుకమ్మ ఆటలు రాత్రి వరకు కొనసాగాయి. వీరికి కావాల్సిన ఏర్పాట్లను కళాశాల యాజమాన్యం చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గోన్న ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్రెడ్డి విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు దరించి బతుకమ్మ ఆడడం సంతోషానిచ్చిందన్నారు. తెలంగాణ సాంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, పరిపాలనాధికారి సుమన్, ఉద్యోగులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# ప్రభుత్వ కళాశాల లెక్చరర్‌కు డాక్టర్ రేట్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న జాలిగాం రమేష్ కు డాక్టరేట్ సాధించారు. ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎన్ విజయ పర్యవేక్షణలో తెలంగాణలోని పాక్షిక శశిక మండలాల్లో నీటిపారుదల యాంత్రీకరణ మరియు వ్యవసాయ వృద్ధి అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయన పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ సి ఓ ఈ నరసింహ చారి జాలిగాం రమేష్ కు డాక్టరేట్ వచ్చినట్లు ప్రకటించారు. జాలిగాం రమేష్ కు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కాసిం రాళ్ల సుధాకర్, లెక్చరర్లు తిక్క.రమేష్, వి.హేమచంద్ర, బి. వంశీ, బి.సంజీవ్,ఈ.రూపారాణి, ఎం.బాబురావు, వసీం తదితరులు శుభాకాంక్షలు.

# చేనేత రంగాన్ని ఆదుకోవాలి

- ప్రభుత్వాలు చిన్నచూపు చూడొద్దు
- 23 లక్షల త్రిఫ్టు ఫండ్ డబ్బులు పంపిణీ
- చేనేత సహకార సంఘం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగం చేనేత రంగమే అని, ప్రభుత్వాలు చేనేత రంగాన్ని చిన్నచూపు చూడకుండా అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని చేనేత సహకార సంఘం అధ్యక్షులు, కేడీసీసీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద చేనేత కార్మికులకు త్రీఫ్ట్ పండు డబ్బులను పంపిణీ చేశారు. 47 మంది కార్మికులకు 23 లక్షల 76 వేల డబ్బులను పంపిణీ చేయగా, చిందం అశోక్ అనే కార్మికుడు చనిపోగా కుటుంబానికి 5 లక్షల చేనేత భీమా డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకోవాలని, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. కార్మికుల కోసం థ్రిఫ్టు ఫండ్ విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమిషనర్ శైలజకు కార్మికులు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్యామ్, జీయం రియాజ్,ప్రశాంత్, కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కంటి పరీక్షలు




**ఇల్లందకుంట అక్టోబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంట మండల వైద్య అధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాసు మాట్లాడుతూ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య అధికారి ఉప వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.వారి కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్ కంటి పొరల సమస్యలు ఉన్నవాళ్ళకు ఆపరేషన్‌కి రిఫర్ చేశామని, ఆపరేషన్ అవసరంలేని కార్మికులకు కంటి అందాలను అందజేసినట్టు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్, ఎంపీడీఓ పుల్లయ్య. ఏపీఓ రాజేశ్వర్ రావు, డాక్టర్ కళ్యాణ్, శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- గ్రామ ప్రత్యేక అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి
- పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- బతుకమ్మ, దసరా ఉత్సవాలలో గ్రామ పంచాయతీ విధులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బతుకమ్మ దసరా పండుగలు వస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో బతుకమ్మ వేడుకలు, గ్రామపంచాయతీ విధులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ గారితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధంగా ముఖ్యమైన పండుగ బతుకమ్మ అని, ప్రతి గ్రామంలో ఈ వేడుకలు ఘనంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రత్యేక అధికారులు శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. బతుకమ్మ, దసరా వేడుకల నేపథ్యంలో గ్రామాలలో అవసరమైన లైటింగ్, బతుకమ్మ ఆట స్థలాలను శుభ్ర పరచడం, బతుకమ్మ నిమజ్జనం చేసే చోట లైటింగ్, పారిశుధ్యం వంటి ఏర్పాట్లను ప్రత్యేక అధికారులు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.గ్రామాలలో విద్యుత్ సరఫరా కు సంబంధించి ఎటువంటి కోతలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిధులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని, బతుకమ్మ వేడుకలలో ఎటువంటి లోటు ఉంచడానికి వీలులేదని అన్నారు. రూరల్ ప్రాంతాల్లో విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపిఓ ప్రతిరోజు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని, ప్రతి రోజు చెత్త సేకరించి సెగ్రిగేట్ చేయాలని, సీగ్రేషన్ షెడ్ ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెక్రిగేషన్ షెడ్ వినియోగం పై అక్టోబర్ 25 నుంచి 30 వరకు స్పెషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ గారు తెలపడం జరిగిందని. గ్రామాలలో ఎక్కడ ప్లాస్టిక్ మరియు చెత్త కనిపించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు సంబంధిత అధికారులు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమీక్ష సమావేశం

## - నిర్వహించిన ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పరిసర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ నిర్లక్ష్యం కారణంగా జల, వాయు, శబ్ద కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తమ పరిధిలోకి వచ్చే డివిజన్లు ,గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు నిర్వహణ , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు. నగరంలో అస్తవ్యస్తంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. వీధి వ్యాపారులను గుర్తించి వారి వ్యాపారం సజావుగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అదేశించారు. పచ్చదనం పెంపొందించి , ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు చేసి, ఐలాండ్ లు ఏర్పాటు చేసి నగర సుందరీకరణ పనులు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నగరంలో రాముని గుండాలు, జనగామ శివాలయం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, ఎల్లంపల్లి, సుందిళ్ల రిజర్వాయర్లు, ఉపరితల, భూగర్భ బొగ్గు గనులు, గోదావరినది ఉన్నందున అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఒక బృహత్ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరించి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.నగరంలో టి యు ఎఫ్ ఐ డి సి , డి ఎం ఎఫ్ టి , ఎస్ డి ఎఫ్ తదితర పథకాలతో చేపట్టిన పనుల పురోగతి సమీక్షించారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్, కమీషనర్ (ఎఫ్ ఎ సి) అరుణ శ్రీ, ఆర్ ఎఫ్ సి ఎల్ జనరల్ మేనేజర్ ప్రదీప్ వర్మ, సింగరేణి ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్, నగర పాలక సంస్థ ఎస్ ఈ శివానంద్, సెక్రెటరీ రాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ ,ముస్తఫా, నాయకులు పాత పెల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5 వరకు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

## - ఎంపీడీవో ప్రాంగణంలోని ఎం.ఆర్.సి కేంద్రంలో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డీఎస్సీ పరీక్షలు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలోనే ఎం.ఆర్.సి కేంద్రంలో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన జిల్లాలో 93 పోస్టులకు గాను 1:3 రేషియో క్రింద ఎంపిక చేసిన 202 డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 6 కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, పెద్దపల్లి జిల్లా పరిధిలో 202 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని , ఇప్పటి 177 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మిగిలిన 25 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అక్టోబర్ 5 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 99పై స్టే విధించాలి హైడ్రాపై హైకోర్టుకు కేఏపాల్



**హైదరాబాద్,(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. జీవో నెంబర్ 99పై స్టే విధించాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరుగగా.. హైడ్రా కూల్చివేతలు తక్షణమే ఆపేయాలని పాల్ వాదనలు వినిపించారు. అయితే ఇప్పటికిప్పుడు కూల్చివేతలు ఆపలేమని న్యాయస్థానం వెల్లడించింది. హైడ్రా కు చట్టబద్ధత కల్పించిన తరువాతే యాక్షన్ మొదలు పెట్టాలని పార్టీ ఇన్ పర్సన్‌గా కేఏ పాల్ వాదనలు వినిపించారు. అక్రమ కట్టడాలు కూల్చివేతలకు 30 రోజులు ముందే నోటీసులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వాదనలు విన్న హైకోర్టు.. ప్రతివాదులుగా హైడ్రా, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ ధాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది.

# ఆయిల్ పామ్ సాగు పై రైతులతో అవగాహన సదస్సు

## నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి భాస్కర్



**పెద్దపల్లి, అక్టోబర్ 04( ది క్రైమ్ న్యూస్ )** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలన్నారు.రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు మొక్కకు 20 రూపాయల చొప్పున ఎకరానికి 57 మొక్కలు అవసరం అవుతాయ్యి . మొక్క పూర్తి ధర 220 రూపాయలు, ఒక మొక్క కి రైతు ధర 20 రూపాయలు డిడి కట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలు కూడా వేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలియజేశారు.కంపెనీ నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి 4200 చొప్పున మెయింటనెన్స్ క్రింద డబ్బులు రైతుకు వస్తాయి తెలిపారు .ఆయిల్ పామ్ తోటలో డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించి సంబంధిత కంపెనీ పూర్తి బాధ్యతలు తీసుకుంటుందని ,రైతు సోదరులు కేవలం మొక్కకు 20 రూపాయల చొప్పున డిడి కట్టాలన్నారు. భవిష్యత్తులో ఆయిల్ డిమాండ్ దృష్ట్యా ఆయిల్ ఫాం సాగు చేసినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని .ఆయిల్ పామ్ సాగు విస్తరణ కొరకు మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# కన్వీనర్ కోటా సీట్లకు వెబ్ఆప్షన్లు ప్రారంభం..

## - అక్టోబరు 6 వరకు అవకాశం

## - కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల కోసం రెండో రౌండ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ రౌండ్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రెండో రౌండ్‌లో వెబ్ఆప్షన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అక్టోబరు 4 మధ్యాహ్నం నుంచి 6వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు వెబ్ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని ప్రకటనలో తెలిపింది. ఇక కన్వీనర్ కోటా కింద మొదటి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు అక్టోబరు 4వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు కేటాయించిన మెడికల్ కాలేజీలో చేరాల్సి ఉంటుందని యూవర్సిటీ పేర్కొంది. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీట్లను దక్కించుకున్న విద్యార్థుల వివరాలను కూడా కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ గురువారం ప్రకటించింది. కాలేజీల వారీగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆర్మీ కేటగిరీ కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 447 మంది అర్హత సాధించారు. 31 మందికి సరైన పత్రాలు లేవని వెల్లడించింది. మొత్తంగా 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీకి అందించింది. ఈ మేరకు హెల్త్ వర్సిటీ తాజా ప్రకటన విడుదల చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్యాంకుల్లో 1511 పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెరిగింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు అక్టోబర్ 4వ తేదీతో తుది గడువు ముగియనుంది. తాజా ప్రకటనతో ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 14వ తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# హిజ్బుల్లా నాయకుల సమావేశంపై దాడి.. నస్రల్లా వారసుడు సఫీద్దీన్ హతం?

**బీరూట్,(ది క్రైమ్ న్యూస్):** హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ హిజ్బుల్లా లక్ష్యాలను ఎంపిక చేసి నాశనం చేస్తోంది. హసన్ నస్రల్లాను చంపిన తర్వాత, ఇజ్రాయెల్ మీడియా ఇప్పుడు అతని వారసుడు హాషీమ్ సఫీద్దీన్‌ను చంపినట్లు పేర్కొంది. అందిన సమాచారం ప్రకారం, బీరూట్‌లో హాషీమ్ సఫీద్దీన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ముగ్గురు ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గురువారం అర్ధరాత్రి భీకరమైన వైమానిక దాడులను చేశాయని., అందులో హత్యకు గురైన హిజ్బుల్లాహ్ నాయకుడు హసన్ నస్రల్లా బంధువు, సంభావ్య వారసుడు హాషీమ్ సఫీద్దీన్‌పై దాడులు జరిగాయని తెలిపాయి.ఈ ఇజ్రాయెల్ దాడి నస్రల్లాను చంపిన దాడి కంటే చాలా పెద్దదని చర్చించుకుంటున్నారు. తాజాగా జరిగిన దాడులలో బంకర్ పూర్తిగా ధ్వంసమైంది. బీరూట్‌లోని దహీహ్ శివారులోని హాషీమ్ సఫీద్దీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. సఫీద్దీన్ సీనియర్ హిజ్‌బుల్లా అధికారులతో అండర్‌గ్రౌండ్ బంకర్‌లో రహస్య సమావేశం నిర్వహిస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. ఇజ్రాయెల్ నస్రల్లాను చంపిన తర్వాత ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత పెద్దదైన బాంబు దాడుల్లో ఇది ఒకటి.ఈ దాడికి సంబంధించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (%×ణఖీ%) లేదా లెబనాన్ లోని హిజ్బుల్లా నుండి ఇంకా అధికారిక ప్రకటన లేదు. హమాస్ నెట్‌వర్క్ అధిపతి జాహి యాసర్ అబ్ద్ అల్-రజెక్ ఔఫీని వెస్ట్ బ్యాంక్ లోని తుల్కర్మ్‌లో పగటిపూట చంపినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) గురువారం రాత్రి ప్రకటించింది. సెప్టెంబరు 2న ఎట్రెటాట్‌లో కార్ బాంబింగ్ దాడికి ఓఫీ ప్లాన్ చేసినట్లు %×ణఖీ% ఒక ప్రకటనలో తెలిపింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా అనేక దాడులకు ఓఫీ ప్లాన్ చేసినట్లు ప్రకటన పేర్కొంది.

# అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

## ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు

## గ్రూప్ 1పై హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు

## గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై పిటీషన్లపై విచారణ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని పేర్కొంటూ జి దామోదర్‌రెడ్డితోపాటు వికారాబాద్, యాదాద్రి, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మరో అయిదుగురు ఈ పిటీషన్లను దాఖలు చేశారు. అంతేకాకుండా తాజాగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ సమయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది కీలక విషయాలను ధర్మాసనానికి తెలియజేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల కీపై అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్ట్‌ల వారీగా నిపుణుల కమిటీకి పంపి, వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ హైకోర్టుకు నివేదించింది. మెయిన్స్ క్వాలిఫై అయిన వారికి త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని తెలిపింది. ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపించారు. గ్రూప్ 1 పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలు వచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించి, కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకుని రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేసినట్లు తెలిపారు. మిగిలినవారు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా కోర్టును ఆశ్రయించారన్నారు. రెండోసారి నోటిఫికేషన్ జారీని సవాల్ చేసిన అభ్యర్థితో పాటు కీని సవాల్ చేసిన పిటిషనర్లలో ముగ్గురు మెయిన్స్‌క అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా ఆలోచించి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులైనట్లు కాదన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని, ఈ పిటిషన్‌లను కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు. అయితే గురువారం కోర్టులో వాదనలు పూర్తికాకపోవడంతో తదుపరి విచారణను అక్టోబరు 4కి వాయిదా వేశారు. శుక్రవారం ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత కోర్టు అంతిమ నిర్ణయం ఏం చెబుతుందనేది వేచి చూడాలి.

# కొనసాగుతున్న హైడ్రా తరహా కూల్చివేతలు

## నాగార్జునసాగర్‌లోనూ హైడ్రా తరహా కూల్చివేతలు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లోనే కాదు నాగార్జున సాగర్‌లోనూ హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పేదోళ్ల ఇండ్లను మున్సిపల్ అధికారులు దౌర్జన్యంతో కూల్చివేస్తున్నారు. సాగర్ పైలాన్‌కు చెందిన ముడావత్ లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిపైకి 20 మంది సిబ్బందిని తీసుకొచ్చి మున్సిపల్ అధికారులు భయభ్రాంతులకు గురి చేశారు. వాళ్ల ఇంటిని కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై బాధితులు మండిపడుతున్నారు. తమ జాగాలో నిర్మాణం చేపడుతున్న పేదల ఇంటిని మున్సిపల్ కమిషనర్ శ్రీను ఉద్దేశపూర్వకంగానే కూల్చివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యుత్సాహం చూపిస్తూ ఎలాంటి సమాచారం లేకుండా తమ సిబ్బందితో వచ్చి ఇంటిని కూల్చివేయం ఆమానుషమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రేవంత్ రెడ్డి సర్కార్ పేదల కడుపు కొడుతున్నదని మండిపడుతున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం చాతగాక హైడ్రా పేరుతో పేద ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మరోవైపు మూసీ బాధితులు కూడా రేవంత్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అసలు ముఖ్యమంత్రిగానే మాట్లాడుతున్నాడా అని మండిపడుతున్నారు. లక్ష మంది మూసీ బాధితులం జేసీబీలు తీసుకొని రేవంత్ రెడ్డి ఇంటికి మీదకు వెళ్తామని హెచ్చరిస్తున్నారు. ఎంతమంది మీద కేసులు పెడతారు.. రేవంత్ రెడ్డిని చంపడానికి అయినా, చావడానికి అయినా సిద్దమని వార్నింగ్ ఇస్తున్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

**న్యూఢిల్లీ,(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించనుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తీసుకువచ్చింది. 2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియాలోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది. మొదటి దశ రెండు సంవత్సరాలు, రెండో దశ మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రక్రియ, అర్హత పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రకారం.. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు యువతకు ఇంటర్న్‌షిప్ లోని 10 శాతాన్ని చెల్లిస్తాయి. కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్)లో భాగంగా కంపెనీలో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ పొందాలనుకునే నిరుద్యోగులు ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లై చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఉద్యోగం పొందాలనుకునే వారి వయసు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. చదువు పూర్తి చేసినవారికి మాత్రమే ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలి. అయితే ఐఐఎం, ఐఐటి, ఐఐఎస్ఈఆర్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారికి ఈ పథకం వర్తించదు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసినవారు, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసినవారు ఈ పథకానికి అర్హులు. విద్యార్థులకు క్లాస్ రూమ్ చదువులతో పాటు కంపెనీలలో ప్రాక్టికల్ ఉద్యోగ అనుభవం ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా లభిస్తుంది. ఈ పథకం కోసం అక్టోబర్ రెండో వారంలో ప్రభుత్వం అన్ లైన్ పోర్టల్ ప్రారంభించబోతోంది. ఈ పథకంల ప్రభుత్వంతో ఒప్పందం ఉన్న కంపెనీలు ఈ ఆన్‌లైన్ పోర్టల్ లో ప్రత్యేకంగా డాష్ బోర్డ్ కేటాయిస్తాయి. అందులో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కంపెనీ లొకేషన్, ఉద్యోగం కావాల్సిన విద్యార్హత, ఇంటర్న్‌షిప్ కు లభించే సదుపాయాలు.. ఇలా అన్ని వివరాలుంటాయి. పోర్టల్ అభ్యర్థుల తమ వివరాలు నమోదు చేస్తే.. అదే రెజ్యూమ్ కూడా తయారు చేస్తుంది. ఇంటర్న్‌షిప్ కు అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు తమకు సూట్ అయ్యే ఏదైనా అయిదు కంపెనీలలో అప్లై చేసుకోవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు ప్రభుత్వం అన్ని అప్లికేషన్లు పరిశీలించి తరువాత నవంబర్ 15 లోగా అభ్యర్థులకు వారి సెలెక్షన్ గురించి తెలియజేయబడుతోంది. డిసెంబర్ 2, 2024 నుంచి ఇంటర్న్‌షిప్ మొదలవుతుంది. మార్చి 2025 లోగా మొత్తం 1.25 లక్షల అభ్యర్థులకు ఇంటర్న్‌షిప్ అందుతుంది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం విధి విధానం ప్రకటించాలి

## - మీడియా అకాడమి ఏకపక్ష వ్యవహారంపై అభ్యంతరం - ఇళ్ళస్థలాలకు దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను మభ్య పెట్టొద్దు - ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్...

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనె జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుడిని బెదిరించి భారీగా నగదు స్వాహా

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ క్రైం పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వీరిలో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. మరోసారి భాగ్యనగరంలో ఓ బాధితుడు వీరి వలలో పడ్డాడు. వారు ఎక్కడి నుంచో ఫేక్ ఖాతాలు సృష్టించి అమాయకుడిని బెదిరించి భారీగా నగదును స్వాహా చేశారు. బాధితుడు మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు అసలు విషయం చెప్పాడు. పోలీసులకు మోసపోయిన విషయం చెప్పడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వాట్సాప్ కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు బాధితుడిని మోసం చేశారు.. బాధితుడి దగ్గరి నుంచి పదికోట్ల అరవై లక్షల రూపాయలకు పైగా సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. హైదరాబాద్‌కు చెందిన వృద్ధుడు(73) తనకు ఎలాంటి సంతానం లేకపోవడంతో డబ్బునంతా బ్యాంకులో జమ చేసుకున్నాడు. అయితే ఈ ఏడాది జూలై 8న ఆ వృద్ధుడికి సైబర్ మోసగాళ్లు వాట్సాప్ కాల్ చేసి, ముంబైలో వృద్ధుడి పేరు మీద ఒక బ్యాంకు అకౌంట్ తెరిచారని, దాని మీద మనీలాండరింగ్ జరిగిందని బాధితుడిని భయపెట్టారు. అంతేకాకుండా వాట్సాప్‌లో ఈడీ, ఐటీ విభాగాల పేరిట కొన్ని లేఖలు కూడా పంపించారు.తనకు ఈ మనీలాండరింగ్‌కి సంబంధం లేకుండా చేయాలంటే తాము చెప్పినట్టు వినాలని వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు భయపెట్టారు. మనీలాండరింగ్‌కి తనకు సంబంధం లేదని తేలాలంటే ఆయన ఖాతాల్లోని నగదును, అలానే హిందూ వివాహచట్టం ప్రకారం తన భార్య పేరిట ఉన్న ఖాతాలోని డబ్బును కూడా తమకు పంపాలని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు గురిచేశారు.. ఈ నేరంతో మీ డబ్బుకు సంబంధం లేదని మా దర్యాప్తులో తేలితే మూడే రోజుల్లో మీ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని, అవసరమైతే మేమే కోర్టుకు హాజరవుతామని నమ్మించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే 3 నుంచి7 ఏళ్ల శిక్ష తప్పదని, లేకపోతే పోలీసులు అరెస్ట్ చేస్తారని వృద్ధుడిని భయపెట్టారు. దీంతో గత జూలై 8 వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 11 విడతలుగా బాధితుడి ఖాతాల్లోని మొత్తం రూ.పది కోట్ల అరవై లక్షలకు పైగా నేరగాళ్లు సూచించిన



ఖాతాల్లోకి వృద్ధుడు పంపించాడు. ఆ తర్వాత సైబర్ నేరగాళ్లు వృద్ధుడికి కాల్ చేయడం మానేశారు. నేరంతో సంబంధం లేదని తేలితే మూడు రోజుల్లోనే డబ్బును తిరిగి ఖాతాలకు బదిలీ చేస్తామని చెప్పి, రోజులు గడిచినా ఎలాంటి స్పందన లేకపోవడంతో వృద్ధ దంపతులు టీజీసీఎస్బీకి ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఝాన్సీ, గోరక్ పూర్, వారణాసి, బెంగళూరు, గురుగ్రామ్, బిహార్, మణిపుర్‌లలోని పలు ప్రాంతాలకు చెందిన ఖాతాలకు ఆ డబ్బు వెళ్లిందని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. సైబర్ క్రైం పోలీసులు ఈ కేసులో వేగం పెంచారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు సూచిస్తున్నారు.

## తెలంగాణకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భారీ విరాళం

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ సీఎం సహాయ నిధికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళం అందించింది. అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహారెడ్డి, సురేందర్ పాటు ఇతర ముఖ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ ను కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం కార్యక్రమాలకు అండగా విరాళం అందించినందుకు వారిని సీఎం అభినందించారు.

## చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు

### సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.. సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖసీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం అయన సీఎంకు లేఖ రాశారు. అజీజ్ నగర్‌లో తన బంధువుల పేరు మీద ఉన్న ఫామ్ హౌస్‌కు అధికారులను పంపించాలని కోరారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మా నిర్మాణం ఉంటే మార్క్ చేయించండి. మా సొంత ఖర్చులతో ఆ నిర్మాణాలను కూల్చి వేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.' అని కేవీపీ స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టు తీర్పు ఆహ్వానించదగ్గ పరిణామం

### మాజీ మంత్రి ఆర్కే రోజా

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):**సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ద్వారా విచారణ జరపాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నిర్ణయం జస్టిస్ బీఆర్ గవాయ్ , జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం అందించిన విచారణలో వెలువడింది, ఇది ఈ రోజు ఉదయం జరిగింది. ఈ కేసు గురించి సుప్రీంకోర్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను



సమీక్షించడం జరిగింది. అయితే.. దీనిపై మాజీ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూ ప్రసాదాల వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. సుప్రీం తీర్పుతో అయినా సున్నితమైన భక్తుల మనోభావాలతో కూడుకున్న శ్రీవారి ప్రసాదాల విషయంలో రాజకీయ దురుద్దేశపూరిత వ్యాఖ్యలు అందరూ మానుకుంటే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.మొదటి నుంచి మేము భావిస్తున్నది రాష్ట్ర ముఖ్యమంత్రే విచారణ, ఆధారాలతో సంబంధం లేకుండా రాజకీయ ఆరోపణలు చేసిన నేపథ్యంలో వారి పరిధిలోని విచారణతో నిజాలు బయటికి రావని స్వతంత్ర దర్యాప్తు సంస్థ కావాలని కోరుకున్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా సిట్ సరిపోదని, కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో విచారణ జరగాలనే వాదనతో మా డిమాండ్కు విశ్వసనీయత పెరిగిందన్నారు రోజా. సుప్రీం పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తుతో వాస్తవాలు బయటికి వస్తాయని, తద్వారా గాయపడిన కోట్లాది మంది భక్తుల మనోభావాల్ని పునరుద్ధరించినట్టు అవుతుందని తిరుపతి ఆడబిడ్డగా నమ్ముతున్నానన్నారు.

## విద్యుత్ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

### ప్రైవేటే విద్యుత్ ఉత్పత్తి సంస్థల అధిపతులతో మంత్రి సమీక్ష

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ స్టేట్ గా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బుధవారం సచివాలయంలో విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రైవేటే విద్యుత్ ఉత్పత్తి సంస్థల అధిపతులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేశంలోని ప్రతిష్ఠాత్మక అన్నీ పునరుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏపీ జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ%ా% ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన అన్నీ సమస్యలను కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల కోసం 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ముందుకు వెళ్తున్నారని, ఈ విషయం గతంలోనే గుజరాత్ వేదికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ప్రకటించినట్లు గుర్తు చేశారు. దీనిలో భాగంగానే పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముందడుగు పడిందని తెలిపారు. ఈ సమావేశంలో పెట్టుబడిదారులు లేవనెత్తిన జనరేషన్ బేస్డ్ ఇన్సెంటీవ్స్ (జీబీఐ), లేట్ పేమెంట్ సర్ చార్జ్ (ఎల్పీఎస్), ట్యాక్స్ పాస్ థ్రూ (టీపీటీ), క్యాపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సీయూఎఫ్) తదితర సమస్యలపై మంత్రి మాట్లాడుతూ.. వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు .పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ఏపీ కేరాఫ్ అడ్రెస్ గా నిలుస్తుంది మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ను త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ పాలసీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల రద్దు, న్యాయస్థానాల్లో ఉన్న వ్యాజ్యాలతో పాటు పెట్టుబడిదారులు ఎదుర్కొన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సమగ్రంగా సమీక్షించి పారిశ్రామికవేత్తలకు అనుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. గత ఐదేళ్ల తరువాత మొట్టమొదటి సారి విద్యుత్ ఉత్పత్తి దారులతో కూటమి ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడం పై పెట్టుబడిదారులు హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన భరోసా, భవిష్యత్తులోపెట్టుబడిట్టేందుకుమనోధైర్యాన్నినింపిందని వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రకటించారు.

## ఆదాయం పెంచేలా చూడండి..!

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదాయార్జన శాఖలపై సమీక్ష సమావేశం అధికారులు పలు సూచనలు చేసిన ముఖ్యమంత్రి

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** ఆదాయార్జన శాఖలపై ఫోకస్ పెట్టారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ వచ్చిన ఆయన.. మధ్యాహ్నం ఆదాయార్జన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రభుత్వ ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.. ఈ సందర్భంగా జీఎస్టీ వసూళ్లపై ఆరా తీశారు.. జీఎస్టీ ఎగవేత జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ఇక, జీఎస్టీ క్లైమ్‌ల విషయంలోనూ అధికారులు అలర్ట్‌గా ఉండాలన్నారు ముఖ్యమంత్రి.. గత ప్రభుత్వంలో ఎక్సైజ్, గనుల వంటి శాఖలను తమ సొంత ఆదాయాలను పెంచుకునేలా వ్యవహరించారని మండిపడ్డారు చంద్రబాబు.. ప్రజలకు ఇబ్బందుల్లేని పాలసీలతో అమలు చేస్తూనే.. ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేశాలుజారీచేశారు.మరోవైపు.ఆదాయార్జన శాఖల్లో ఉన్న లూప్ హోల్స్‌ను సరి చేసుకుంటే మరింతఆదాయంవస్తుందనిఅభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు..

**జగిత్యాల, రాయికల్ (ది క్రైమ్ న్యూస్):** రాయికల్ చండీ పరివార్ గుడికోట ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన అమ్మవారు శుక్రవారం 2వ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మునుగోటి సాయి సుధీర్ శర్మ దీక్షాపరుల సహకారంతో అమ్మవారిని గాయత్రీ దేవి గా శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాల దారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సచివాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

### సచివాలయం మూడో అంతస్తు నుంచి దూకిన ఎమ్మెల్యే



**ముంబై(ది క్రైమ్ న్యూస్):** మహారాష్ట్ర సచివాలయం మంత్రాలయం వద్ద శుక్రవారంనాడు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సచివాలం మూడో అంతస్తు నుంచి అధికార కూటమికి చెందిన ఎన్‌సీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్ సహా పలువురు గిరిజన ఎమ్మెల్యేలు కిందకు దూకడం కలకలం రేపింది. అయితే ఇలాంటి ఘటనలను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన సేఫ్టీ వల లో వారు చిక్కుకుపోయారు. పోలీసులు వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. జీర్వాల్‌తో పాటు బీజేపీ ఎంపీ హేమంత్ సవ్రా, ఎమ్మెల్యేలు కిరణ్ లహమతే, హిరిమాన్ ఖోస్కర్, రాజేష్ పటేల్ కూడా సేఫ్టీ నెట్‌లపై దూకిన వారిలో ఉన్నారు. పోలీసులు వారిని బయటకు తెచ్చిన తర్వాత కూడా వారు తన నిరసనను మంత్రాలయ ఆవరణలో కొనసాగించారు. పంచాయతీల (ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్-పీఈఎస్ఏ) చట్టం 1996 కింద గిరిజనులను ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించాలని గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతున్నారు. పీఈఎస్ఏలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అక్టోబర్ 2023 నుంచి 17 వివిధ కేటగిరీల్లో గిరిజనుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలిపి వేశారని వారు తెలిపారు. రెవెన్యూ, ఆరోగ్య శాఖ సహా పలు శాఖల్లో టీచర్లు, ఫారెస్ట్ గార్డు, ఇతర పోస్టులకు రిక్రూట్‌మెంట్ జరుపుతున్నారని, గిరిజనేతరులు ఉద్యోగాల్లో చేరడం, నియామక పత్రాలు అందుకోవడం జరిగినా, పీఈఎస్‌లో రిజర్వ్‌డ్ పోస్టులను ఇంతవరకూ రిక్రూట్ చేయలేదని వారన్నారు. పీఈసీఏ కింద షెడ్యూల్డ్ ట్రైబ్ అభ్యర్థులను నియామకాల సస్పెండ్‌కు వ్యతిరేకంగా, ఎస్సీ జాబితాలో ధాంగర్స్‌ను చేర్చడాన్ని నిరసిస్తూ వీరంతా ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రిని కలుసుకునేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతోనే తాము మంత్రాలయ నుంచి కిందకు దూకాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. 15 నుంచి 16 మంది గిరిజన ఎమ్మెల్యేలు మంత్రాలయ వద్ద నిరసనల్లో పాల్గొనగా, వారిలో పలువురు అక్కడి నెట్‌లపైకి దూకారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు గిరిజన ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే శుక్రవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

## బాబుకు భయం లేదు.. భక్తి లేదు..

### సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నా

### సుప్రీం ఆదేశాలపై జగన్ విమర్శలు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** తిరుమల లడ్డు వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సిట్ ను సుప్రీం కోర్టు రద్దు చేసి, ప్రత్యేక కమిటీ ద్వారా విచారణకు ఆదేశించిన నేపథ్యంలో.. మాజీ సీఎం జగన్ తాజాగా స్పందించారు. తాడేపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అబద్దాలు మాట్లాడే సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ విచారణను రద్దు చేసి, సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని తాను స్వాగతిస్తున్నానన్నారు. టీటీడీ అనేది ఒక పెద్ద వ్యవస్థ అని, అక్కడ కల్తీ జరిగే అవకాశం ఉండదన్నారు. అన్నీ పరీక్షలు చేసిన అనంతరం ట్యాంకర్ల నెయ్యిని లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే సాక్షాత్తు టీటీడీ ఈవో లడ్డు తయారీకి కల్తీ నెయ్యిని ఉపయోగించలేదని ప్రకటించినా.. సీఎం హోదాలో ఉన్న చంద్రబాబు అబద్ధాన్ని నిజం చేసేందుకు విశ్వప్రయత్నం చేశారన్నారు. జూలై 6న వచ్చిన నెయ్యి ట్యాంకర్ లను వెనక్కు పంపడం జరిగిందని ఈవో ప్రకటించినా.. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నెయ్యి కల్తీ వ్యవహారాన్ని బాబు తెర మీదికి తెచ్చారన్నారు. తిరుమల ప్రతిష్టను, లడ్డు విశిష్టతను దెబ్బతీసేందుకు.. బాబు రాజకీయంగా ఈ వివాదాన్ని తెరమీదికి తెచ్చారన్నారు. సుప్రీం కోర్టు అక్షింతలు వేసినా.. టీడీపీ సోషల్ మీడియా ద్వారా తమ నేతలకు చుక్కెదురైందని ప్రచారం చేస్తున్నారన్నారు. దైవం అంటే బాబుకు భయం, భక్తి లేదని.. అదే ఉండి ఉంటే ఇప్పటికే ప్రజలకు క్షమాపణలు చెప్పేవారని తెలిపారు. కోట్ల మంది మనోభావాలు దెబ్బతీసేందుకు గ్లోబల్ ప్రచారంను టీడీపీ సాగించిందని తెలుపుతూ తాము ప్రధానికి లేఖ రాశామన్నారు. ఇప్పటికైనా బాబు బుద్ధి మారాలని జగన్ అన్నారు.బాబు లాంటి పొలిటీషియన్ ఉండడం మన ఖర్మ అంటూ.. ఇలాంటి పొలిటీషియన్ రాకూడదన్నారు. లడ్డు విశిష్టతను తగ్గించేందుకు బాబు కుట్ర పన్నినట్లు తాను భావిస్తున్నానన్నారు. అలాగే 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న చంద్రబాబు.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. బాబు చెప్పిన అబద్దాలను ప్రజలు విశ్వసించే స్థాయిలో కూడా లేరన్నారు. పవన్ వారాహి సభ ద్వారా చేసిన కామెంట్స్ పై జగన్ మాట్లాడుతూ.. పవన్ కు సనాతన ధర్మం అంటే ఏ మేరకు తెలుసో నాకు అర్థం కావడం లేదన్నారు. తిరుమల పవిత్రతను బాబు దెబ్బతీస్తుంటే.. పవన్ సనాతన ధర్మం అంటూ వత్తాసు పలుకుతున్నారన్నారు. అలాగే రాజకీయ దుర్బుద్ధి కోసం లడ్డు వివాదాన్ని తీసుకువస్తే.. పవన్ తప్పు తెలిసినా కూడా బాబుకు మద్దతు తెలిపి అభాసు పాలవుతున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారిని రాజకీయంగా వాడుకుంటే మామూలుగా ఉండదని, ఖచ్చితంగా నాశనం కావడం ఖాయమన్నారు. ఏపీ ప్రజలకు ఈ పాపం తగలకుండా.. కూటమి ప్రభుత్వానికే తగలాలని జగన్ శాపనార్థాలు పెట్టారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు ముందు అపశృతి

**తిరుమల,(ది క్రైమ్ న్యూస్):** తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభం కొక్కెం ద్వారానే గరుడ పఠాన్ని ఎగురవేస్తారు అర్చకులు. అయితే ఈ కొక్కి అకస్మాత్తుగా విరిగిపోయిన పరిస్థితి. కొక్కి విరిగినట్లు గుర్తించిన అధికారులు.. అర్చకులకు సమాచారం అందించారు. అర్చకులు హడావుడిగా ధ్వజస్తంభం వద్దకు చేరుకున్నారు. వెంటనే కొక్కిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఇటీవల తిరుమల లడ్డుకి వినియోగించిన నెయ్యి కల్తీకి గురైనట్లు వివాదం రేగగా.. యావత్ దేశం మొత్తం తిరుమలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు టీటీడీ అన్ని చర్యలు తీసుకుంది. అలాగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసింది. పురాణాల ప్రకారం శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలిసిన తొలినాళ్లలోనే బ్రహ్మదేవున్ని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారట. ఈ ప్రకారం ఆనందనిలయం మధ్యలో ఆవిర్భవించిన శ్రీవేంకటేశ్వరుడికి కన్యామాసంలోని శ్రవణ నక్షత్రం నాటికి పూర్తయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిదిరోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించారట బ్రహ్మోత్సవ వాహనసేవలకు విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టిటిడి ఏర్పాట్లు పూర్తిచేసింది. భక్తులందరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా శ్రీవారి వాహన సేవలతో పాటు మూలవిరాట్ దర్శనం కల్పించేందుకు టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఉదయం వాహనసేవ 8 నుండి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుండి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడవాహనసేవ సాయంత్రం 6.30 నుండి రాత్రి 11 గంటల వరకు జరుగుతుంది. ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులను ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీలలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచారు. భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లోకి ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, క్యూలైన్ల గేట్లు పటిష్టంగా ఏర్పాటు చేశారు.

# స్పోర్ట్స్

# ఐపీఎల్ ప్లేయర్లకు కాసుల వర్షమే..

ఐపీఎల్ 2025కి ఇంకా చాలా సమయమే ఉన్నా, ఈ టోర్నమెంట్‌కి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటినుంచే మొదలైపోయాయి. ఈ టోర్నమెంట్ మొదలయ్యే ముందు ఒక పెద్ద వేలం జరగబోతుంది. ఈ వేలం గురించి చాలా రకాల వార్తలు వినిపిస్తున్నాయి కానీ, బీసీసీఐ ఇంకా అధికారికంగా ఏమీ చెప్పలేదు. అయితే, బీసీసీఐ సెక్రటరీ జై షా, తర్వాతి ఐపీఎల్‌లో ఆడే ప్రతి ఆటగాడికి ఒక్కొక్క మ్యాచ్‌కు 7.5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇది పెద్ద బంపర్ ఆఫర్ అని చెప్పుకోవచ్చు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్‌లో అతి పెద్ద పండగలాంటిది. ఈ పండగ ఏటా జరుగుతుంది. ఇందులో భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఆటగాళ్లు పాల్గొంటారు. ఇంతకు ముందు ఏం జరిగేది అంటే ఈ ఆటగాళ్లను వివిధ జట్ల యజమానులు వేలం ద్వారా కొనుగోలు చేసేవారు. వేలంలో ఎంత ధరకు అమ్ముకున్నారో, ఆ ఆటగాడికి అంత డబ్బు వేతనంగా ఇచ్చేవారు. అంటే, ఆటగాడు ఎన్ని మ్యాచ్‌లు ఆడినా, ఒకేసారి అంత డబ్బు వచ్చేది. ఆటగాడు మంచిగా ఆడితే, అదనంగా బహుమతులు కూడా ఇచ్చేవారు. కానీ ఇప్పుడు బీసీసీఐ అనే క్రికెట్ బోర్డు ఒక కొత్త నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి మ్యాచ్ ఆడినందుకు ఆటగాళ్లకు అదనంగా డబ్బు ఇస్తారట. అంటే, ఒక ఆటగాడు ఒక మ్యాచ్ ఆడితే 7.5 లక్షల రూపాయలు అదనంగా







వస్తాయి. ఒక సీజన్‌లో ఒక ఆటగాడు అన్ని మ్యాచ్‌లు ఆడితే, కోటి రూపాయలకు పైగా అదనపు డబ్బు వస్తుంది. ఈ నిర్ణయం వల్ల ఏమవుతుంది అంటే ఆటగాళ్లు మరింత కష్టపడి ఆడతారు. ప్రతి మ్యాచ్‌ను గెలవాలని ప్రయత్నిస్తారు. క్రికెట్ ఆట మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఇప్పుడు ఆటగాళ్లు లీగ్ స్టేజ్‌లో 14 మ్యాచ్‌లు మాత్రమే ఆడరు. ప్లేఆఫ్స్ అనేవి ఉంటాయి. అందులోనూ మరో 3 మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంటుంది. అంటే, ఒక ఆటగాడు మొత్తం 17 మ్యాచ్‌లు ఆడవచ్చు. ఒక ఆటగాడు 17 మ్యాచ్‌లు ఆడితే, అతనికి మొత్తం 1.23 కోట్ల రూపాయలు వస్తాయి. ఒక ఆటగాడు వేలంలో కేవలం 20 లక్షల రూపాయలకే అమ్ముడుపోయినా , అతను అన్ని మ్యాచ్‌లు ఆడితే, అతనికి మొత్తం 1.05 కోట్ల రూపాయలు వస్తాయి. పెద్ద పేరున్న ఆటగాళ్లు వేలంలో కోట్ల రూపాయలకు అమ్ముకునేవారు. కొత్తగా వచ్చిన ఆటగాళ్లు కేవలం 20 లక్షల రూపాయలకే అమ్ముడు పోయేవారు. కొత్త నిబంధన ప్రకారం, ఆటగాడు ఎంతకు అమ్ముడుపోయినా, ఎన్ని మ్యాచ్‌లు ఆడితే అంత డబ్బు వస్తుంది. వారు కూడా పెద్ద ఆటగాళ్లలాగే ఎక్కువ డబ్బు సంపాదించే అవకాశం ఉంది.

# పెళ్లి చేసుకున్న ఆఫ్ఘాన్ క్రికెటర్ రషీద్ ఖాన్..

ఆఫ్ఘనిస్తాన్ యంగ్ సెన్సేషన్ రషీద్ ఖాన్, పెళ్లి చేసుకున్నాడు. కాబూల్‌లో ఘనంగా జరిగిన ఈ వివాహ వేడుకకు దాదాపు 11 వేల మంది అతిథులు హాజరయ్యారు. మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓమర్‌జాయ్, నజీబుల్లా జద్రాన్, రెహ్మత్ షా, ముజీబ్ వుర్ రెహ్మాన్ వంటి ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లు... రషీద్ ఖాన్ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. గౌహతికి చెందిన జోయితా బసు ఖాన్ ఉరఫ్ సోమా ఖాన్ అనే యువతిని రషీద్ ఖాన్ పెళ్లాడినట్టు సమాచారం. ఎంబీఏ చేసిన సోమా ఖాన్ ఫోటోలు కానీ, వీడియో కానీ ఎక్కడా చూపించలేదు. రషీద్ ఖాన్‌తో పాటు తన ముగ్గురు సోదరు ఆమీర్ ఖలీల్, జకీఉల్లా, రజా ఖాన్ కూడా ఒకేరోజు వివాహం చేసుకున్నారు. ఆఫ్ఘాన్‌లో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడైన రషీద్ ఖాన్, కాబూల్‌లో విలాసవంతమైన ఇంపీరియల్ కాంటినెంటల్ హోటల్‌లో జరిగింది. అయితే 26 ఏళ్ల రషీద్ ఖాన్ పెళ్లి గురించి సోషల్ మీడియాలో చాలా పెద్ద చర్చ మొదలైంది. దీనికి కారణం ఆఫ్ఘనిస్తాన్ జట్టుకి వరల్డ్ కప్ గెలిపించేవరకూ తాను పెళ్లి చేసుకోనని రషీద్ ఖాన్ వ్యాఖ్యానించినట్టు ఓ వార్త, తెగ వైరల్ అయ్యింది.. అయితే ఈ వైరల్ వార్తలో నిజం లేదని రషీద్ ఖాన్ చాలా సార్లు చెప్పాడు. టీనేజ్ వయసులోనే ఆఫ్ఘాన్ క్రికెట్ టీమ్‌లోకి వచ్చిన రషీద్ ఖాన్, తన జట్టును మంచి పొజిషన్‌లో నిలబెట్టడమే తన ప్రధాన లక్ష్యమని.. ఆ తర్వాతే ప్రేమ, పెళ్లి గురించి ఆలోచిస్తానని చెప్పాడు. అయితే ఈ మాటలను కాస్త తప్పుగా అర్థం చేసుకున్న కొంతమంది... ఆఫ్ఘనిస్తాన్ జట్టుకి, వరల్డ్ కప్ గెలిపించేవరకూ తాను పెళ్లి చేసుకోనని రషీద్ ఖాన్ చెప్పినట్టుగా మలిచారు.. తాను ఎప్పుడూ అలా చెప్పలేదని, ఈ వార్త ఎలా మొదలైందో కూడా తనకు అర్థం కావడం లేదని టీ20 వరల్డ్ కప్ 2021 సమయంలో కామెంట్ చేశాడు రషీద్ ఖాన్.. సెప్టెంబర్‌లో సౌతాఫ్రికాపై వన్డే సిరీస్ గెలిచింది ఆఫ్ఘనిస్తాన్ జట్టు. సౌతాఫ్రికాపై ఆఫ్ఘాన్‌కి ఇదే మొట్టమొదటి విజయం. అంతకు ముందు టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీలో సెమీ ఫైనల్‌కి అడుగుపెట్టింది. ఐసీసీ టోర్నీల్లో



ఆఫ్ఘనిస్తాన్‌కి ఇదే బెస్ట్ పర్ఫామెన్స్.. టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాపై 21 పరుగుల తేడాతో గెలిచి షాక్ ఇచ్చిన ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 84 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. టీమిండియా మినహా క్రికెట్ ఆడే 46 దేశాలపై విజయాలు అందుకుంది ఆఫ్ఘనిస్తాన్ జట్టు.. ఇప్పటిదాకా వన్డేల్లో 190, టీ20ల్లో 152 వికెట్లు తీసిన రషీద్ ఖాన్, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో 500లకు పైగా వికెట్లు తీశాడు.

## మా దేశ క్రికెట్ ఐసీయూలో ఉంది

తమ దేశ క్రికెట్ ఐసీయూలో ఉందని, చికిత్స అందించడానికి స్పెషలిస్టులు కూడా లేరని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ అన్నాడు. పాక్ స్టార్ ప్లేయర్ బాబర్ అజామ్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న నేపథ్యంలో లతీఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌లో నాయకత్వ సంక్షోభం ఏర్పడిందని పేర్కొన్నాడు. "ఇది నాయకత్వ సంక్షోభం. పాకిస్థాన్ క్రికెట్ ఐసీయూలో ఉంది. చికిత్స అందించడానికి నిపుణులు ఎవరూ లేరు. అసలు బాబర్ అజామ్ తిరిగి కెప్టెన్సీని తీసుకోవాల్సింది కాదు. జట్టు రాణించలేదు, అతను పెద్దగా పరుగులు చేయలేదు. అయితే కెప్టెన్సీకి రాజీనామా చేసిన నిర్ణయం ఆలస్యమైందని నా అభిప్రాయం. ఈ నిర్ణయం అతనిపై మాత్రమే కాదు, జట్టుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది"అని రషీద్ లతీఫ్ అన్నాడు. సారథి బాధ్యతల నుంచి బాబార్ తప్పుకోవడం ఇది రెండో సారి. 2023 వన్డే వరల్డ్ కప్ ముగిసిన అనంతరం జట్టు పేలవ ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. టీ20లకు బాబర్ అజామ్ స్థానంలో షాహిన్ అఫ్రిదిని కెప్టెన్‌గా నియమించారు. కానీ అఫ్రిదికి కేవలం న్యూజిలాండ్ సిరీస్ వరకే ఛాన్స్ ఇచ్చారు. టీ20 వరల్డ్ కప్ ముంగిట తిరిగి వైట్ బాల్‌కు బాబార్‌ను తిరిగి కెప్టెన్‌గా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నియమించింది. కానీ ఈ మెగాటోర్నీలో పాక్ ఘోర వైఫల్యాలను చవిచూసింది. అమెరికాతో చేతిలోనూ ఓటమిపాలై కనీసం గ్రూప్ స్టేజ్‌ను కూడా దాటలేకపోయింది. మరోవైపు కెప్టెన్సీ మార్పులపై పాకిస్థాన్ టీమ్‌లో ఐకమత్యం దెబ్బతిందని సమాచారం. ఆటగాళ్ల మధ్య గొడవలు మొదలయ్యాయని తెలిసింది. ఈ నేపథ్యంలో ఒత్తిడి మేరకు బాబర్ అజామ్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడని ప్రచారం కూడా సాగుతోంది. కాగా, బాబర్ స్థానంలో మహ్మద్ రిజ్వాన్ జట్టు పగ్గాలు అందుకునే అవకాశం ఉంది. పాకిస్థాన్ తరఫున బాబర్ అజామ్ ఇప్పటి వరకు 54 టెస్టులు, 117 వన్డేలు, 123 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 3962 పరుగులు, వన్డేల్లో 5729 పరుగులు, టీ20ల్లో 4145 పరుగులు చేశాడు.

## హిజాబ్ ధరించి గేమ్‌లో పాల్గొన్న క్రీడాకారిణి



ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ గురువారం నుండి ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్ బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచినా.. అభిమానుల కళ్లు మాత్రం స్కాటిష్ బౌలర్‌పైనే ఉండిపోయాయి. ఆ బౌలర్ హిజాబ్ ధరించి క్రికెట్ ఆడింది. మహిళల క్రికెట్‌లో ఇలాంటి దృశ్యం చాలా అరుదుగా కనిపిస్తుంది. స్కాట్లాండ్‌కు చెందిన 25 ఏళ్ల బౌలర్ అబ్తాహ్ మక్సూద్ తొలిసారి ప్రపంచకప్ ఆడుతుంది. ఆమె.. ఇతర ఆటగాళ్ళలాగా టోపీ పెట్టుకోదు, హిజాబ్ ధరిస్తుంది. తల, మెడ చుట్టూ చుట్టుకుని ఉంటుంది. అయితే.. దుబాయ్‌లో 37 డిగ్రీల వేడిలో కూడా, అబ్తాహ్ హిజాబ్‌లో బౌలింగ్ చేయడం గమనార్హం. ఈఎస్‌పిఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. హిజాబ్ తన గుర్తింపు అని, అందుకు గర్వపడుతున్నానని అబ్తాహ్ తెలిపింది. స్కూల్ డేస్ నుంచి హిజాబ్ ధరిస్తున్నట్లు చెప్పింది. అయితే హిజాబ్ ధరించి క్రికెట్ ఆడటం అంత ఈజీ కాదని పేర్కొంది. తన చిన్నప్పటి నుంచి హిజాబ్ ధరించిన ముస్లిం అథ్లెట్‌ను చూడలేదని.. హిజాబ్ ధరించి క్రికెట్ ఆడటానికి వచ్చినప్పుడు చాలా భయపడ్డానని చెప్పింది. కానీ, తాను ధైర్యం కోల్పోలేదని.. తాను కూడా హిజాబ్ ధరించి క్రికెట్ ఆడేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. హిజాబ్ ధరించిన యువతులు తనను చూడగలుగుతారు.. వారు కూడా ధైర్యం పొందుతారని చెప్పింది. అబ్తాహ్ క్రికెట్ ఆడటానికి ముందు.. హిజాబ్ ధరించి టైక్వాండో ఆడింది. ఆమె టైక్వాండోలో బ్లాక్ బెల్ట్. 2014లో ఈ క్రీడలో దేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఆ టోర్నీలో ఆమె స్కాట్లాండ్ జట్టు జెండా బేరర్ కూడా.

## పాండ్యా బౌలింగ్‌పై టీమిండియా కోచ్ అసంతృప్తి!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ అనంతరం భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. ఆదివారం నుంచి బంగ్లాదేశ్‌తో ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే టీమిండియాతో కలిసిన హార్దిక్ పాండ్యా.. తొలి టీ20 వేదికైన గ్వాలియర్‌లో ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టిన హార్దిక్ పాండ్యా.. గంటల కొద్దీ నెట్స్‌లో బంతులు వేసాడు. టీమిండియా నయా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్.. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను పర్యవేక్షించాడు. అయితే హార్దిక్ బౌలింగ్ తీరుపై మోర్నీ మోర్కెల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ విషయంపై హార్దిక్ పాండ్యాతో మోర్నీ మోర్కెల్ సుదీర్ఘంగా చర్చించాడని.. బౌలింగ్ శైలిలో కాస్త మార్పు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా స్టంప్స్‌కు దగ్గరగా వెళ్లి బంతులు వేస్తున్నాడని గుర్తించి మోర్నీ మోర్కెల్.. పలు సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాకు సలహాలు ఇచ్చిన అనంతరం మోర్నీ మోర్కెల్ యువ పేసర్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షించాడు.ఐపీఎల్ సెన్సేషన్ మయాంక్ యాదవ్ ఈ టీ20 సిరీస్‌కు ఎంపికవ్వగా.. అతను ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులేసి అందరి దృష్టిని ఆకర్షించిన మయాంక్ యాదవ్.. గాయంతో భారత్ తరఫున ఆడే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇప్పుడు గాయం నుంచి పూర్తిగా కోలుకొని బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యాడు. అతనితో పాటు మరో యువ పేసర్ హర్షిత్ రాణా కూడా బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ కూడా ముమ్మరంగా సాధన చేశాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా.. బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడిన ఆటగాళ్లను టీ20 సిరీస్‌కు దూరంగా ఉంచారు. దాంతో కుర్రాళ్లతో కూడిన జట్టును సూర్యకుమార్ యాదవ్ నడిపించనున్నాడు.

## షమీని మళ్లీ టార్గెట్ చేసిన మాజీ భార్య



భారత్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ చాలా కాలం తర్వాత ఇటీవల తన కుమార్తెను కలుసుకున్నాడు. భార్య హసీన్ జహాన్‌తో ఆరేళ్ల క్రితం విడిపోయిన షమీ.. కుమార్తెతో కలిసి షాపింగ్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియా పోస్ట్ చేశాడు. అయితే ఆ షాపింగ్ అంతా షో అంటూ షమీపై మరోసారి హసీన్ జహాన్ విరుచుకుపడింది. "బెబో.. చాలా రోజుల తర్వాత మళ్లీ నిన్ను చూశాను. ఎంతలా నిన్ను ప్రేమిస్తున్నానో మాటల్లో చెప్పలేను" అంటూ కూతురితో కలిసి షాపింగ్ చేస్తున్న వీడియోను షమీ పోస్ట్ చేయగా.. అభిమానుల నుంచి చాలా పాజిటివ్ రియక్షన్స్ వచ్చాయి. కానీ.. మహ్మద్ షమీ ఇష్యూ ఏదైనా వెంటనే రంగంలోకి దిగిపోయే హసీన్ జహాన్.. ఈసారి కూడా అతడ్ని వదల్లేదు. షమీ గురించి ఆనంద్‌బజార్.కామ్‌తో హసీన్ జహాన్ మాట్లాడుతూ "నా కుమార్తె పాస్‌పోర్టు గడువు ముగిసింది. కొత్త పాస్ పోర్టుకు షమీ సంతకం అవసరం. దాంతో ఆమె తన తండ్రిని కలిసేందుకు వెళ్లినా షమీ సంతకం చేయలేదు. కూతురితో కలిసి షాపింగ్ మాల్‌కు వెళ్లాడు. వాస్తవానికి అది షమీ ప్రచారం చేసే కంపెనీ. అందుకే అతడ్ని అక్కడికి తీసుకెళ్లింది. నా కుమార్తె ఆ దుకాణం నుంచి బూట్లు, బట్టలు కొనుగోలు చేసింది. కానీ.. వాటికి షమీ డబ్బులు చెల్లించలేదు. ప్రమోషన్‌లో భాగంగానే ఆ షాపింగ్ చేశారు. కాబట్టే.. షమీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. నిజానికి నా కుమార్తెకు గిటార్, కెమెరా కావాలి. కానీ షమీ ఆ వస్తువులను కొనివ్వలేదు" అని చెప్పుకొచ్చింది. కూతురు గురించి షమీ ఎప్పుడూ అడగడని హసీన్ జహాన్ తెలిపింది. నెల రోజుల క్రితమే పాపని కలిశాడని.. కానీ అప్పుడు ఎలాంటి పోస్టులు పెట్టలేదని.. ఇప్పుడు ప్రమోషన్స్ కోసమే ఆ వీడియోను పోస్ట్ చేశాడని ఆరోపించింది. 2018 నుంచి విడిగా ఉంటున్నా.. మహ్మద్ షమీ, హసీన్ జహాన్ ఇప్పటి వరకు చట్టబద్ధంగా విడాకులు మాత్రం తీసుకోలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. షమీ ప్రతి నెలా హసీన్ జహాన్‌కు భరణం కింద ఒక లక్షా 30 వేల రూపాయలు చెల్లించాలని కోర్టు గతంలో తీర్పునిచ్చింది. ఇందులో 80 వేల రూపాయలు హసీన్ జహాన్ కుమార్తె పెంపకానికికాగా.. మిగిలిన రూ.50 వేలు హసీన్ జహాన్‌కు వ్యక్తిగత భరణం. గాయం కారణంగా గత ఏడాది నవంబరు నుంచి క్రికెట్‌కి మమ్మద్ షమీ దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉంటూ గాయం నుంచి ఇటీవల కోలుకుంటున్నట్లు కనిపించిన షమీ.. మళ్లీ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. అతని మోకాలి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. దాంతో మరి కొన్నాళ్ల పాటు ఆటకి షమీ దూరం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

## 16 పరుగుల తేడాతో స్కాట్‌లాండ్‌ను ఓడించిన బంగ్లాదేశ్

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ %జం% స్కాట్లాండ్ తలపడ్డాయి. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు విజయం సాధించింది. బంగ్లాదేశ్ జట్టు దశాబ్దం తర్వాత మహిళల టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో గెలుచింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 16 పరుగుల తేడాతో స్కాట్‌లాండ్‌ను ఓడించింది. దీంతో.. పదేళ్ల తర్వాత టీమ్ విజయం సాధించడంతో జట్టులోని ఆటగాళ్లంతా భావోద్వేగానికి గురయ్యారు. దీని వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఒకటి.. టీ20 వరల్డ్‌కప్‌ను 10 ఏళ్ల తర్వాత గెలుచుకోవడం, రెండో కారణం ఈ టీ20 వరల్డ్‌కప్‌ను బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉండగా, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అక్కడ నిర్వహించలేకపోయారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. బంగ్లాదేశ్ 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. బంగ్లాదేశ్‌లో శోభనా మోస్త్రి 36, షాతి రాణి 29, కెప్టెన్ సుల్తానా 18 పరుగులతో రాణించారు. స్కాట్లాండ్ తరఫున సస్కియా హార్లీ మూడు వికెట్లు తీసింది. 120 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ జట్టు 20 ఓవర్లు ఆడి ఏడు వికెట్లు కోల్పోయి 103 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ సారా బ్రీస్ 49 పరుగులు చేసినప్పటికీ, ఇతర బ్యాట్స్‌మెన్లు రాణించలేకపోయారు. బంగ్లాదేశ్‌లో రీతూ మోని రెండు వికెట్లు పడగొట్టింది. 2023, 2020, 2018, 2016 టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. జట్టు చివరి విజయం 2014 టీ20 ప్రపంచకప్‌లో ఉంది. బంగ్లాదేశ్.. శ్రీలంక, ఐర్లాండ్‌లను ఓడించినప్పుడు ప్రపంచ కప్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ.. బంగ్లాదేశ్ జట్టుకు విజయం నమోదు కాలేదు.

## కీలక మ్యాచ్లో సీఎస్కే తడబడడంతో ధోని అలా చేశాడు



టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని మైదానంలో ఎంత ప్రశాంతంగా ఉంటాడో ప్రత్యేకంగా అతని గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఎలాంటి పరిస్థితులలోనైనా తన భావోద్వేగాలను అస్సలు బయటపెట్టడు. జట్టు ఓడినా, గెలిచినా తన సంతోషాన్ని పంచుకోడు. దాంతోనే ధోనిని అందరూ మిస్టర్ కూల్ అని పిలుస్తూ ఉంటారు. అయితే ధోని కూడా తన భావోద్వేగాలను ప్రదర్శించేవాడని, తన కోపాన్ని అదుపు చేసుకోలేని ఘటనలు చాలా ఉన్నాయని అతనితో కలిసి ఆడిన కొంతమంది ఆటగాళ్లు ఒక్కో సందర్భంలో తాజాగా వెల్లడిస్తున్నారు. ధోని కోపంతో డ్రెస్సింగ్ రూమ్ వెలుపల ఉన్న స్క్రీన్ ను బద్దలు కొట్టాడని ఆ మ్యాచ్ కు కామెంటేటర్ గా ఉన్న భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ ఆకరి దశలో ఆర్సిబి, సిఎస్కే మధ్య జరిగిన మ్యాచ్ తో చివరి ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు అయింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే చెన్నై ప్లే ఆఫ్స్ కు చేరుకునేది. కానీ కీలక మ్యాచ్లో సీఎస్కే తడబడిపోయింది. చివరి ఓవర్లో 18 పరుగులు చేస్తే చెన్నై నాకౌట్ కు వెళ్లే అవకాశాలు ఉండేవి. కానీ ఆర్సిబి బౌలర్ ఏడు పరుగులు ఇచ్చి ఎంఎస్ ధోని వికెట్ ను తీశాడు. ఈ మ్యాచ్లో సంచలన విజయంతో బెంగుళూరు ప్లేఆఫ్స్ కు చేరుకుంది. దీంతో ఆర్సిబి ఆటగాళ్లు సంబరంలో మునిగిపోయారు. చెన్నై ప్లేయర్లతో కరచాలనం చేసేందుకు కాస్త సమయాన్ని తీసుకున్నారు. అదే సమయంలో ధోని డ్రెస్సింగ్ రూమ్ వెలుపల ఉన్న స్క్రీన్ ను బద్దలు కొట్టాడని హర్భజన్ సింగ్ తాజాగా తెలిపారు. ఈ విషయం తెలియడంతో ధోని అభిమానులు ఏంటి ఎప్పుడు కూల్ గా ఉండే ధోనీకి ఇంత కోపం కూడా వస్తుందా అని కామెంట్లు చేస్తున్నారు.

# చింతగింజల వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే అస్సలోదలరు..ఆ సమస్యలకు చెక్ పెట్టొచ్చు!



కీళ్ల నొప్పులతో బాధపడేవారికి చింతగింజలు దివ్యౌషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చింత గింజల పొడితో దంత సమస్యలను దూరం చేసుకోవచ్చునని చెబుతున్నారు. ఇందుకోసం ముందుగా చింత గింజలను పొడి చేసి అందులో నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయా. దాంతో రోజూ దంతాలను తోముకోవాలి. దీంతో దంతాలు తెల్లగా మారుతాయి. దంతాలపై ఉండే గార, పాచి సైతం మాయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహంతో ఇబ్బంది పడుతున్నవారికి చింత గింజలు అద్భుతమైన వరం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం చింతల గింజల పొడిని నీళ్లలో కలిపి మరిగించి డికాషన్‌ను తయారు చేసుకోవాలి. ఈ డికాషన్‌ను రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు కప్పు మోతాదులో తాగుతుండాలి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. మధుమేహం అదుపులో ఉంటుంది. అంతేకాదు, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే చింతగింజలను పొడి ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే అజీర్ణం తగ్గుతుంది. చింత గింజల పొడి డికాషన్‌ను తాగడం వల్ల హైబీపీ సైతం తగ్గుతుంది. ఈ గింజల్లో ఉండే పొటాషియం బీపీని తగ్గిస్తుంది. చింత గింజల్లో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజల పొడిలో నీళ్లు కలిపి ఆ మిశ్రమాన్ని గాయాలు, పుండ్లపై రాయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. చర్మంపై మంగు మచ్చలు ఇతర సమస్యలతో బాధపడేవారు చింత గింజలను తీసుకోవాలని సూచిస్తున్నారు. చింత గింజల్లో ఉండే ఆయుర్వేద గుణాలు చర్మం పై ఉన్న మంగు మచ్చల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చింత గింజలను పొడిలా తయారుచేసి, ఆ పొడిలో తేనె కలిపి మచ్చల ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. ఈ మిశ్రమాన్ని క్రమం తప్పకుండా అప్లై చేస్తూ ఉంటే.. మీ చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. చింతగింజల పొడిని రోజూ ఓ అర టీస్పూన్ మేర రోజుకు రెండు సార్లు నీటితో కలిపి తీసుకోవాలి. పాలు లేదా నెయ్యిని కూడా వాడొచ్చు. దీనివల్ల మోకాళ్ల నొప్పులు దూరమవుతాయి. నాలుగు వారాల్లో మోకాళ్ల నొప్పులు పూర్తిగా నయం కావడానికి అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మోకాలి నొప్పులతో బాధపడే వారు ఈ పొడిని క్రమం తప్పకుండా వాడితే ప్రయోజనం ఉంటుందని సూచించారు.



# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# నాగకేసర పువ్వులతో ఆరోగ్యప్రయోజనాలు పుష్కలం..! ఇలా వాడితే అనేక సమస్యలకు దివ్యౌషధం..!!

సహజంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో నాగకేసర్ అద్భుతంగా పనిచేస్తుంది. నాగకేసర పువ్వుతో జలుబును తగ్గించుకోవచ్చు. అందుకు గాను.. ఈ పువ్వును తీసుకుని బాగా నలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుంటే జలుబు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి జీవనశైలిలో కడుపు సంబంధిత సమస్యలు సర్వసాధారణం. అజీర్ణం, అసిడిటీ, గుండెల్లో మంట, గ్యాస్, కడుపునొప్పి, వాపు వంటి సమస్యలను అధిగమించడానికి నాగకేసర్ వాడితే ఉపశమనం కలుగుతుంది. . దీని కోసం, మీరు ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నాగకేసర పువ్వులతో తయారు చేసిన పొడి, తేనె కలిపి తీసుకుంటే, అజీర్ణం, అసిడిటీ, గ్యాస్, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి వెక్కిళ్లు వచ్చాయంటే ఒక పట్టాన తగ్గవు. అటువంటి పరిస్థితిలో నాగకేసర పువ్వుల పొడితో వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆ పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకోవాలి. అదే పొడిని చెరుకు రసంతో కలిపి కూడా తీసుకోవచ్చు. దీంతో వెక్కిళ్లు



తగ్గిపోతాయి. ప్రస్తుత కాలంలో చాలా మందికి 40ఏళ్లు కూడా దాటకుండానే కీళ్ల నొప్పుల సమస్య కూడా సర్వసాధారణమైపోతోంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే నాగకేసర్ చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. దీని కోసం, నాగకేసర గింజల నూనెను కీళ్లపై లేదా నొప్పి ఉన్న ప్రదేశాలపై నెమ్మదిగా మర్దన చేయాలి.. ఇది నొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.దీంతో కీళ్ల నొప్పులు తగ్గుతాయి. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే జ్వరం కూడా తగ్గుతుంది. పావు టీస్పూన్ తేనెను అర టీస్పూన్ పొడితో కలిపి తీసుకోవాలి. దీన్ని రోజుకు 2 సార్లు తీసుకోవాల్సి ఉంటుంది. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే పైల్స్, ఆస్తమా వంటి సమస్యలు తగ్గుతాయి. ఆ మిశ్రమాన్ని రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవాలి. నాగకేసర నూనెను గాయాలు, పుండ్లపై రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నాగకేసర పువ్వుల పొడిని కలిపి తాగితే తలనొప్పి తగ్గుతుంది. చాలా మంది మహిళలు బహిష్టు సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడుతుంటారు. బహిష్టు రక్తస్రావం సాధారణమైనప్పటికీ, అధిక రక్తస్రావం అనారోగ్యకరం. మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే, నాగకేసరిని ఈ విధంగా ఉపయోగించండి. ఇందుకోసం 250-500 మి.గ్రా.నగకేసర్ పొడిని పాలవిరుగుడుతో కలిపి మూడు రోజులపాటు తినాలి. ఇది కాకుండా మీ రోజువారీ ఆహారంలో మజ్జిగ తీసుకోండి. ఇలా చేయడం వల్ల మెనోరేజియా సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

# తెల్ల జుట్టు నల్లగా మార్చడానికి హెన్నా అవసరం లేదు.. ఈ ఒక్కటి చాలు..!




తెల్లజుట్టును నల్లగా మార్చేందుకు రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్‌ను వాడుతుంటారు. కానీ ఈ రకమైన ఉత్పత్తులు మీ జుట్టును తాత్కాలికంగా నల్లగా చేసే రసాయనాలను ఉపయోగిస్తాయని, అవి దీర్ఘకాలంలో తీరని నష్టాన్ని కలిగిస్తాయని మీకు తెలుసా? అందుకే సహజసిద్ధంగా జుట్టును నల్లగా మార్చుకోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకు ఒక మంచి రెసిపీని కూడా సూచించారు. దానికోసం పెద్దగా కష్టపడనక్కర్లేదు కూడా. మన వంటింట్లో ఎప్పుడూ రెడీగా ఉండేదే.. అదే కాఫీపొడి. అవును, ఇది తెల్లజుట్టును నల్లగా మార్చడంలో అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దాం. సహజంగా తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి కాఫీ నుండి రంగును తయారు చేసుకోవచ్చు. దీని కోసం, రెండు పెద్ద చెంచాల కాఫీ పొడి, ఒక కప్పు కండీషనర్ తీసుకోండి. ఈ రెండింటినీ బాగా కలపండి. తర్వాత ఆ పేస్ట్‌ని జుట్టుకు బాగా పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. అప్పుడు మీ జుట్టును నీటితో మాత్రమే కడగాలి. షాంపూ వాడకూడదు. అలాగే మరో విధానంలో కాఫీపొడి తీసుకొని అందులో అలోవెరా జెల్ కలపండి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని జుట్టుకు పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. తర్వాత మీ జుట్టును సాధారణ నీటితో కడగాలి. ఇప్పుడు కూడా షాంపూ ఏమాత్రం ఉపయోగించకూడదు. కాఫీ తెల్లని జుట్టును నల్లగా మార్చడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది హెన్నా కంటే ఎక్కువ ప్రయోజనకరం. కాఫీ మీ జుట్టుకు సహజంగా పోషణను అందిస్తుంది, ఇది జుట్టుకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. బ్రౌన్ కలర్ జుట్టు సహజంగా కూల్ గా కనబడేలా చేస్తుంది. కాఫీపొడితో మీ జుట్టు చక్కని మెరుపు సంతరించుకుంటుంది. కాఫీ లోపలి నుండి జుట్టుకు మెరుపు తెచ్చేలా పనిచేస్తుంది. దీనితో పాటు, ఇది తలలో కొల్లాజెన్‌ను పెంచుతుంది. కాబట్టి మెరిసే జుట్టు కావాలంటే కాఫీని ఇలా వాడండి. అంతేకాదు, కాఫీ జుట్టుకి మంచి కండీషనర్ కూడా. మీ జుట్టు లోపలి నుండి తేమగా ఉండేలా కాఫీ పనిచేస్తుంది. కాఫీలోని గుణాలు మీ జుట్టును సహజంగా సిల్కీగా చేస్తాయి. ఈ సూచనలు అన్నీ కేవలం మీకు అవగాహన కోసం మాత్రమే.. వీటిని ప్రయోగించేముందు నిపుణుల సలహాకూడా తీసుకుంటే మంచిది.

# ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి.. దీని లాభాలు చూస్తే షాకవుతారు.!

బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. కొందరు పచ్చి బెండకాయలు కూడా తింటారు. అయితే బెండకాయను నీటిలో నానబెట్టి, ఆ నీటిని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. నాలుగు లేత బెండకాయలు తీసుకొని వాటిని శుభ్రంగా కడిగి, నిలువుగా, అడ్డంగా ముక్కలుగా కోసి మంచినీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని వడపోసి తాగాలి. దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి,బి, ఫోలిక్ యాసిడ్, పుష్కలంగా ఉంటాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో విటమిన్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ఛాయలు తగ్గిస్తుంది. మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ మంచి ఔషధం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయలు నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. ముఖ్య గమనిక ఏంటంటే ఇప్పుడు మనం చెప్పుకున్న విషయాలన్నీ కేవలం అవగాహన కోసం మాత్రమే.. వీటిని ప్రయోగించేముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.



# జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి




శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.



# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్ చిత్ర శుక్లా

టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. నాలుగు రోజుల క్రితమే అంటే సెప్టెంబర్ 30న రాత్రి 9:31 తనకు బిడ్డ పుట్టాడని వెల్లడించిన బ్యూటీ, ఇదే ముహూర్తానికి తమకు పెళ్లి జరిగిందని, ఇప్పుడు అదే ముహూర్తానికి బాబు పుట్టడంతో ఆ టైమ్ అనేది తనకు మరింత స్పెషల్ గా మారింది అంటూ ఇన్స్టాగ్రామ్ లో తన న్యూ బార్న్ బేబీ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది. మరి పెళ్లయిన తర్వాత ఈ హీరోయిన్ సినిమాల్లో నటిస్తుందా లేదంటే పర్సనల్ లైఫ్ కి పరిమితం అయిపోతుందా అనేది చూడాలి.







# మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం

మిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.




# షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది

దసరా తర్వాత మాస్ మహారాజా రవితేజ ధమాకా మొదలువుతందా? అంటే అవుననే తెలుస్తోంది. ఏంటి ధమాకా అంటే దసరా సందర్భంగా ఉండాలి గానీ...పండగ వెళ్లిన తర్వాత దసరా ఏంటి? అనుకుం టున్నారా? అయితే వివరాల్లోకి వె ళ్లాల్సిందే. రవితేజ కథనాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అయితే యాక్షన్ సన్నివేశాల షూటింగ్ కారణంగా రవితేజ గాయపడటంతో తాత్కాలికంగా షూటింగ్ ఆపేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి రవితేజ విశ్రాంతి లోనే ఉన్నారు. ఇల్లు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతున్నారు. తాజాగా రవితేజ కోలుకోవడంతో మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. సుదీర్ఘంగా సాగే షెడ్యూల్ ఇది. ఇందులో కొన్ని యాక్షన్ సన్నివేశాలతో పాటు టాకీ పార్టు చిత్రీకరణ ఉంటుందని సమాచారం. అప్పటి నుంచి రవితేజ విశ్రాంతి లోనే ఉన్నారు. ఇల్లు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతున్నారు. తాజాగా రవితేజ కోలుకోవడంతో మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. సుదీర్ఘంగా సాగే షెడ్యూల్ ఇది. ఇందులో కొన్ని యాక్షన్ సన్నివేశాలతో పాటు టాకీ పార్టు చిత్రీకరణ ఉంటుందని సమాచారం. ప్రేక్షకాభిమానులకు మంచి కిక్కిచ్చే రవితేజ మార్క్ సన్నివేశాలు కొన్ని చిత్రీకరిస్తారుట. అనంతరం సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఇవ్వబోతున్నారుట. అది టీజర్ అవ్వొచ్చని గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. మరి అది టీజరా? లేక ఇంకేదైనా వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారా? అన్నది తెలియాలి. ఇందులో రవితేజకు జోడీగా శ్రీలీల నటిస్తోంది. ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం ఉన్నా? కెమిస్ట్రీ సూపర్ అని ధమాకా చిత్రం ప్రూవ్ అయింది. అందుకే రాజా మరోసారి ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. పైగా ధమాకా మంచి విజయం సాధించిన చిత్రం. ఆ తర్వాత నటించిన చిత్రాలన్ని ఫ్లాప్ అయ్యాయి. అలా రాజాకి శ్రీలీల ఎంట్రీ అన్నది చిన్న సెంటిమెంట్ గా కూడా కలిసొచ్చింది. ఇందులో రవితేజ ఆర్పీఎఫ్ అధికారి పాత్ర పోషిస్తున్నాడు. అన్ని పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.




# వార్ 2 సెట్‌లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!

దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.



# ఆకట్టుకునే సస్పెన్స్ థ్రిల్లర్ 'కలి'

శివ సాషు దర్శకత్వంలో లీలా గౌతమ్ వర్మ నిర్మాణ సారధ్యంలో రుద్ర క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కిన సినిమా 'కలి'. సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా కి జీవన్ బాబు సంగీతం సమకూర్చగా ఈరోజే విడుదలైన ఈ సినిమా ఎలా ఉందో ఈ సమీక్షలోకి వెళ్లి తెలుసుందాం. శివరామ్ (ప్రిన్స్), వేద (నేహా కృష్ణ) ఇద్దరు ప్రేమించుకున్నారు. పెద్దలకు ఇష్టం లేకపోయినా ఎదురించి పెళ్లి చేసుకున్నారు. తన మంచి తనంతో తండ్రి వారసత్వం నుంచి వచ్చిన ఆస్తులను పోగొట్టుకుంటాడు శివరామ్. తన బంధువులే తనను మోసం చేయడం తో శివరాం బాధపడుతుంటారు. తన చేతకానితనంవల్లే తమ పరిస్థితి ఇలా అయ్యిందని వేద శివరామ్ ను వదిలివెళ్లిపోతుంది. ఒంటరితనంతో ఉన్న శివరామ్ కి సూసైడ్ ఆలోచనలు వస్తాయి. ఈ సమాజానికి తాను ఫిట్ అవునని ఉద్దేశ్యంతో ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమవుతాడు. ఆ సమయంలోనే తన ఇంటికి ఎవరో వస్తారు. ఓ గేమ్ ఆడదామా అని ప్రిన్స్ ని రెచ్చగొట్టి ఆ ఆటను ముందుకు తీసుకెళతాడు. ఇంతకీ శివరామ్ ఇంటికి వచ్చిందెవరు? సూసైడ్ చేసుకోవాలనుకున్న శివరామ్ చివరికి ఎం చేశాడు. అనేదే ఈ సినిమా కథ. ప్రిన్స్ తన పాత్రలో సాదాసీదా వ్యక్తిగా కనిపించి మెప్పించాడు. నరేశ్ అగస్త్య కలి పురుషుడి పాత్రలో అద్భుతంగా నటించాడు. నేహా కృష్ణ, మణి చందన, సివిఎల్ నరసింహారావు, కెదార్ శంకర్ తమ పాత్రలను నిజాయతీగా చేశారు. చిన్న పాత్రలో కనిపించిన గాయత్రి గుప్తా తన నటనతో ఆకట్టుకుంది. ప్రియదర్శి, మహేష్ విట్టా, అయ్యప్ప శర్మ వాయిస్ ఓవర్ పనితనం పాత్రలకు మరింత బలం చేకూర్చింది. చిత్రం ఎక్కువ శాతం ఒకే ప్రదేశంలో, రాత్రి సమయంలోనే చిత్రీకరించబడింది, అయితే రమణ జాగర్లమూడి, నిశాంత్ కటారి సినిమాటోగ్రఫీ మెరుగ్గా ఉంది.జీవన్ బాబు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొంచెం ఎక్కువగా వినిపించినప్పటికీ, దృశ్యాలకు కాస్త బలం చేకూర్చింది. సినిమాలో ఒక్క పాట మాత్రమే ఉన్నా, ఆ పాట ఆకట్టుకునే విధంగా ఉంది. కలి పాత్రతో పాటు అతని నివాసం డిజైన్ అద్భుతంగా నిలిచాయి.లీలా గౌతమ్ వర్మ చిన్న బడ్జెట్‌తో నిర్మించబడినప్పటికీ, సినిమా నిర్మాణ విలువలు స్పష్టంగా కనిపించాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com